Directorate of Information and Public Relations, Hyd. A. P.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 51 | హైదరాబాద్ గురువారం 22-2-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

బర్మా అధ్యక్షునిపై ఆదాయంపన్ను విధింపు అవకాశం

రంగూన్, ఫిబ్ర 21: బర్మా అధ్యక్షుని నెలసరి వేతనం రు. 5 వేలమీద ముప్పుందు ఆదాయం పన్ను విధించడానికి వీలుగా నేడు బర్మా ప్రతినిధుల (దిగువ) సభలో బిల్లు ఆమోదించబడింది. అధ్యక్షునికి మొదటి టరంలో దుస్తులక్రింద ఇవ్వబడే అలవెన్స్ 10 వేలు, రెండో టరంలో ఇవ్వబడే 5 వేలు వరుసగా రెండేసి వేలకు తగ్గించారు. ఏడాదికికల 24 వేల వినోద కార్యక్రమాల అలవెన్సు, 60 వేల ప్రయాణభృతి మార్చబడలేదు.

101788

350 ఏళ్లనాటి ద్విపదతో నెహ్రూకు స్వాగతం

భదస్ (పంజాబ్), ఫిబ్ర 21: ఎన్నికల ప్రచారపర్యటననందర్భంగా నేడుభదస్‌కువచ్చి బహిరంగసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ఉపన్యసించిన తర్వాత పంజాబ్ విధాన సభకు పోటీచేస్తున్న ముగ్గురు ముస్లిం స్వతంత్ర అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. ప్రధాని నెహ్రూపట్ల కాంగ్రెసుపట్ల విశ్వాస పాత్రను తెలిపేందుకు వారు మేవాత్ ప్రాంతానికి 350 సంవత్సరాల క్రితం అక్బర్ చక్రవర్తి వచ్చినప్పుడు పాడిన ఒక ద్విపదను నేడు పాడారు. ఆ ద్విపద ఇది:

"తూ ఢిల్లీకా పాదుషా హంపై పట్టణగధ్ కే రావో
హం ఢిల్లీ మిల్నే న చలేఁ తూ హమారే పట్టణ మిల్నే ఆవో".

రెండోరోజుపోలింగుతో మొత్తం 180 స్థానాల్లో ఎన్నికలుపూర్తి

అకాల వర్షాలు ఓటర్ల ఉత్సాహానికి ఆటంకం కాలేదు

జంటనగరాల్లో పోలింగు ఏర్పాట్లు

రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీలోకనాథం వివరణ: ఫలితాల వెల్లడికై ఫోన్ సౌకర్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఈనెల 25 న జంటనగరాలలో జనరల్ ఎన్నికల పోలింగు ప్రశాంతంగా నిర్వహించుటకై నగర ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, హైదరాబాదుమున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అయిన శ్రీ ఎం. లోకనాథం ఇక్కడ 480 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు వీటిలో 168 పురుష ఓటర్లకు మరో 163 స్త్రీ ఓటర్లకు ప్రత్యేకించబడ్డాయని మిగిలిన 124 స్త్రీ పురుష ఓటర్లు ఓటుచేయుటకు కేటాయించబడ్డవి. ఎన్నికల నిర్వహణలోపాల్గొనే 8 వేల మంది ఉద్యోగులకు ఎన్నికల చట్టంలో పేర్కొనబడ్డ వివిధ అంశాలతో కూడిన ఎన్నికల విధులలో తర్ఫీదు యివ్వబడినది. ఓటర్ల నిర్ణీత పద్ధతిలో బ్యాలట్ పేపర్లపై గుర్తుపెట్టుటను గురించి అలస్యానికి చోటుయివ్వకుండా వివరించే పద్ధతులు వారికి (ఉద్యోగులకు) తెలుపబడినవి. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు సహకరించాలని ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సూచనలు యివ్వబడ్డాయని నగర ఎలెక్షన్ రిటర్నింగ్ ఆఫీసరు ఒక ప్రకటన చేశారు.

పోలింగ్ వేళలలో ఓటుచేయవచ్చిన ఓటర్లు తమ పోలింగుస్టేషన్ నుగుర్తించుటకు వీలుగా ప్రతి పోలింగు స్టేషను ముందు నియోజక వర్గం వివరాలు, కేంద్రం నెంబరు తెలుపుతూ పోస్టర్లు అంటించి వుంచబడతాయి. ఈ కేంద్రాలలో ఓటుచేయవచ్చు. స్త్రీఓటర్లు కావలసిన సమాచారాన్ని లేడీ ప్రిసైడింగ్ ఆఫీసర్ అందచేస్తుంది పోలింగు ఆఫీసర్లుగా స్త్రీలనే సాధ్యమైనంత వరకు నియమించటం జరిగింది.

పోలింగు యెలాంటి అవరోధంలేకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు అధికారులతోసహకరించవలసిందనియెన్నికల లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వారి ఏజంట్లకు అభ్యర్థులను బలపరుస్తున్నవారికి రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ యం. లోకనాథం విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులోని యీక్రింది అసెంబ్లీ పార్లమెంటు నియోజక వర్గాలకు గతములో ప్రకటించిన ప్రకారం యెన్నికల పోలింగు యీనెల 25వతేది ఉదయము 8 గంటలనుంచి సాయంత్రము 5 గంటలవరకు జరుగుతుంది.

హైదరాబాదు పార్లమెంటు స్థానానికి ముషీరాబాదు, సుల్తాన్‌బజారు, బేగంబజారు, ఆసిఫ్‌నగర్, హైకోర్టు, మలక్‌పేట, యాకుత్‌పుర, పత్తర్‌గట్టి, జూబిలీహిల్స్, అసెంబ్లీ నియోజకవర్గాలకు యీ నెల 25న యెన్నికల పోలింగు జరుగుతుంది. నగరంలో ఓటర్లసంఖ్య 2,14,961 అని వీరిలో 2,06859 స్త్రీ ఓటర్లు వున్నారని వీరంతా నగరంలో ఎన్నికల పోలింగులో ఓటుచేయడానికిఅర్హులై వున్నారని ఎలెక్షను రిటర్నింగు ఆఫీసర్ తమ ప్రకటనలో వివరించారు.

రాష్ట్రములోని వివిధ నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలతోపాటు దేశంలోని ముఖ్య నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ఫలితాల తాజా వివరాలను కూడా తెలుపుటకు అవసరమైన యేర్పాట్లు చేయబడుతున్నాయి. ఆ సెంట్రల్ లోను పార్లమెంటులోను ఆయా రాజకీయపార్టీల బలా బలాలను కూడా ఎప్పటికప్పుడు యీ సర్వీసులద్వారా తెలియచేయబడుతాయి.

కర్నూలు మినహా మిగతా ప్రాంతాలనుంచి ఫోన్‌లో యీసమాచారం కోరువారి వద్దనుంచి నిర్ణయమైవున్న మామూలు కాల్ చార్జీ వసూలుచేయబడుతుంది.

నగరంలో ఎన్నికలపోటీ బోర్డు

రాష్ట్రములో జరిగిన యెన్నికల పోటీ ఫలితాలకు సంబంధించిన తాజా వివరాలతోపాటు గెలుపొందిన పార్టీ అభ్యర్థుల బలాబలాలు(స్కోర్) మొదలైనవి జంటనగరాల ప్రజలకు తెలియడానికి వీలుగా ముక్రంజాహిరోడ్‌లోని రాష్ట్ర సమాచార కేంద్రం వెలుపల ఒక పెద్ద బోర్డును వుంచి ఈనెల 25 వ తేదీ సాయంత్రంనుంచి దానిపై యీ వివరాలు ప్రకటించే ఏర్పాటు కూడా చేస్తున్నారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తంతి తపాలా శాఖ ప్రభుత్వ ప్రెస్సువారి సహాయ సహకారాలతో రాష్ట్రసమాచారశాఖ అధికారులు యేర్పాటు చేస్తున్నారు:

సచివాలయంలోని ఎలెక్షన్ కంట్రోల్ రూంలో ఎన్నికల ఫలితాల తాజా తోగట్టాను తెలుసుకొనుటకు వీలుకల్పించబడింది. టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు యిదివరకే యెన్నికల ఫలితాలను హైదరాబాదులో తెలుపుటకై ప్రత్యేకముగా 171 ఫోన్ నెంబర్ యేర్పాటు చేసింది.

'క్రిస్టియన్లు కాంగ్రెస్‌నే బలపరచాలి'

రాష్ట్ర క్రిస్టియన్ సంఘేమ సంఘ ప్రకటన

హైదరాబాదు, ఫిబ్ర 21

ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిలుకు అనుబంధంగల ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ సంఘేమ సంఘం నేడొక ప్రకటనచేస్తూ తెలంగాణ క్రిస్టియన్లంతా కాంగ్రెసు అభ్యర్థుల్ని బలపరచాల్సిందిగా కోరింది. కేరళలోవలనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెసునే క్రిస్టియన్లు బలపరచాలని ప్రస్తావించబడింది.

డాక్టర్ జి. ఎస్. మేల్కోటేను గెలిపించుమని విజ్ఞప్తి

హైదరాబాదు మాజీ డిప్యూటీ మేయర్ డా. సయ్యద్ అఖ్తర్ అహమద్, డా. ఎస్. ఎ సున్నన్, మెథడిస్టు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సి హెచ్. లూక్, "మిలాప్" ఎడిటర్ శ్రీయుద్ధవీర్, మిర్ బందేఅలీఖాన్ ప్రఖ్యాతకవి శ్రీ అల్లామన్ జూన్ ఎఫ్ డి మరియు శ్రీ ఖాజా సర్దారుల్లాఖాన్ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ హైదరాబాదు నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న కాంగ్రెసుఅభ్యర్థి డా॥ జి. యస్- మేల్కోటేను గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మీనన్‌కే ఓటు వేయండి

లండన్, ఫిబ్ర 21

లండన్‌లోని ఇండియన్ వర్కర్స్ అసోసియేషన్ ఉత్తరలాంబాయిలోని ఓటర్లకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కృష్ణ మీనన్‌కే ఓటుచేయవలసిందిగా అపీల్ చేసింది.

జంటనగరాల్లో ఆటంకం కాలేదు

కమ్యూనిస్టుల పోటీ ఉన్నచోట్ల భారీ పోలింగ్, మహిళల్లో ఎక్కువ చైతన్యం

హైదరాబాదు, ఫిబ్రవరి 21

ఆంధ్రప్రదేశ్ లోని 86 అసెంబ్లీ నియోజక వర్గాలలోను పాక్షికంగా 11 పార్లమెంటరీ నియోజక వర్గాల్లోను నేడు ప్రశాంతంగా పోలింగు ముగియడంతో మొత్తం పోటీ ఉన్న 293 అసెంబ్లీ స్థానాలకు 180 స్థానాల్లో ఎన్నికలు పూర్తి అయ్యాయి. అనేక ప్రదేశాల్లో గతరాత్రి అంతా వర్షం కురిసిన యీఉదయం వాతావరణం మేఘావృతమై ఉన్నప్పటికీ పోలింగు సమయానికి ఎక్కడా వర్షం ఆటంకంగా పరిణమించలేదు.

నేటిసాయంత్రం నాగార్జునసాగర్ నుండి తిరిగి వచ్చిన ముఖ్య ఎన్నికల అధికారి శ్రీ కె. సుబ్బారావు ఆ ప్రాంతాల్లో వర్షాలవల్ల పోలింగ్ సాధ్యపడదేమోననిభావించాను కాని నేటి ఉదయం పోలింగ్ సమయానికి అరగంటముందుగా వర్షం ఆగిపోయిందనిచెప్పారు. ఆయన పోలింగ్ ప్రారంభమైన తరువాతనే హైదరాబాద్‌కు ప్రయాణమై వచ్చారు. ఈ కాలంలో ఎన్నడూ యిప్పుడు పడుతున్నట్లు వర్షాలు పడేవి కావు. హైదరాబాద్, ఆలేర్లమధ్య వాగులన్నీ నిండి ప్రవహిస్తున్నాయి. దాన్నిబట్టి రాత్రి యీ ప్రాంతాల్లో భారీవర్షం పడ్డట్లు తేలుతున్నది.

నాగార్జునసాగర్ (పెద్దవూర అసెంబ్లీ స్థానం), ఆలేరు అసెంబ్లీ స్థానం, నల్గొండ పార్లమెంటు స్థానాలకు చెందిన కొన్ని ప్రదేశాల్లో ఎన్నికల ఏర్పాట్లన్నీ తనిఖీ చేసివచ్చిన ఎన్నికల శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ గోపాలరావు విలేఖరులతో మాట్లాడుతూ తాను చూసిన అన్నిచోట్లా పోలింగ్ వేగంగానే సాగినట్లు గమనించానని గంటకు 80 నుండి 110 ఓట్ల వరకూ పోలైనాయనీ చెప్పారు.

కర్నూలులో మగవారికన్న ఆడవారు- అందునా పర్దాస్త్రీలు- అధిక సంఖ్యలోవచ్చి ఓట్లు వేసినట్లు వర్తమానం అందింది.

ఆంధ్రప్రదేశ్ 88 శాసనసభా నియోజక వర్గాలలో 41 లోకసభా సభ్యుల ఎన్నికకై రెండవ రోజైన నేడు పాక్షికంగా పోలింగు జరిగింది. రెండు శాసనసభా స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినందున 86 నియోజకవర్గాలలో మాత్రమే శాసనసభకు పోలింగ్ జరిగింది.

నేడు పార్లమెంటుకు పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో శ్రీయుతులు అనంతశయనం అయ్యంగార్, బి. గోపాలరెడ్డి, కె. రఘురామయ్య, అహమద్ మొహియొద్దీన్, బి- యస్. మూర్తి, ఎస్. జి- రంగా, ఎ- రామారావు రంగంలో నున్నారు.

నేడు పోలింగ్ జరిగిన శాసనసభా నియోజకవర్గాలలో పుట్టూరు, యల్లారెడ్డి నియోజక వర్గాల ఫలితాలకై పలువురు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. మాజీ మంత్రులు శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి, పి- శివమ్మారెడ్డి, కె ఓబులరెడ్డి, జి లచ్చన్న నియోజక వర్గాలలో గూడ నేడు పోలింగు ముగిసింది.

గతరాత్రినుండివర్షంకురియుచున్నప్పటికి మధిర, యల్లందులో కార్యకర్తను వర్షారంభం పోలింగు ప్రారంభమైంది. రెంటిలో చురుకుగా పోలింగ్ సాగింది ఓటర్లు గొడుగులు కప్పుకుని ఓటికతో బారులుతీరి నిలుచున్నారు. మొదటిపోలింగ్ మందకొడిగా ఉన్నా మధ్యాహ్నం వరకు చురుకుగా ప్రారంభమైంది.

కమ్యూనిస్టుల ప్రాబల్యంగల ఆలేరు నాలుగు పోలింగ్ బూతులలోను గతరాత్రి భారీవర్షం కురిసినా లక్ష్యం చేయకుండా బహుళ సంఖ్యాకులు ఓటుచేశారు. కొలనుపాకలో గూడ రైతులు అత్యుత్సాహంతో పోలింగ్‌లో పాల్గొన్నారు. ఆలేరు శాసనసభ స్థానానికి శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (క), శ్రీ ఎ. పున్నారెడ్డి (కాం) పోటీ చేయుచున్నారు. యీ నియోజక వర్గమున్న నల్గొండ పార్లమెంటు స్థానానికి శ్రీ రావి నారాయణరెడ్డి (క), శ్రీ వెంకటరామారావు (కా) నిలుచున్నారు. గతరెండు ఎన్నికలలో నల్గొండ పార్లమెంటుకు, ఆలేరు శాసన సభకు కమ్యూనిస్టులే యెన్నికయినారు. 1952నుండి ఆలేరు నుండి శ్రీమతి కమలాదేవి ప్రాతినిధ్యము వహిస్తున్నది. శ్రీ రావి నారాయణరెడ్డి 1952 లో నల్గొండ పార్లమెంటు స్థానానికి దేశముఖంటి కన్నా అత్యధిక ఓట్లను పొంది గెలిచారు. ఆలేరు, కొలనుపాక బూతులలో పోలింగు శాంతియుతముగా, చురుకుగా సాగింది. ఈ రెండు బూతులలో మొదటి 3 గంటలలో దాదాపు 6వేల ఓటర్లు ఓటువేశారు. ఈ నియోజకవర్గాలను దర్శించిన విలేఖరులకు మహిళా ఓటర్లలో చాలా మంది వృద్ధులే అగుపించారు.

శ్రీమతి కమలాదేవి జన్మస్థలమైన కొలనుపాక గ్రామములో అత్యుత్సాహంతో ఓటర్లు పోలింగు బూతుకు వెళ్లగా గ్రామమంతా పాడుపడినట్లగుపించిందట. మార్కింగు పద్ధతి ఓటర్లకు యిబ్బందేమీ కలిగించలేదు.

నగరానికి సమీపమందలి ఘటకేశ్వర్ పరిస్థితి యింతో రీతి వుంది. కార్మికులు అధికముగా నివసించు ఈ ప్రాంతములోని రెండుబూతులు 1-30 గంటలకు నిర్మానుష్యముగా నుండినవి. కాని ఉదయము పోలింగు చురుకుగానే సాగింది. ఇచట శాసన సభా స్థానానికి శ్రీమతి సుమిత్రాదేవి (కా), శ్రీమతిలక్ష్మీబాయి (ప్ర.సో.) మరో ముగ్గురు పోటీచేయుచున్నారు. పార్లమెంటరీ స్థానానికి కేంద్ర ఉపమంత్రి అహమద్ మొహియొద్దీన్, కాంగ్రెసు తిరుగుబాటుదారు శ్రీ పులి రామస్వామి నిలుచున్నారు

హైదరాబాద్ తూర్పుప్రాంతంలో మబ్బులు దట్టంగా పట్టి ఉన్నా వాతావరణములో కూడా పోలింగ్ బాగానే సాగింది. విలేఖరుల బృందం తమ పర్యటనలో పలమకోలు గ్రామానికి వెళ్ళినప్పుడు మధ్యాహ్నం 3 గంటలప్పుడు వర్షం అక్కడ బాగాకురిసింది. ఈనియోజక వర్గమంతటా 50 శాతం ఓట్లు పోలియ్యాయని అంటున్నారు.

జడ్చెర్ల నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థికి తిరుగుబాటు కాంగ్రెస్ వారికి పోటీఉంది. జడ్చెర్ల స్థానికంలో నయిజే 60 శాతం వరకూ ఓట్లు పడ్డాయి. ఇక్కడకూడా స్త్రీలే అధిక సంఖ్యలో బూతులవద్ద క్యూల్లోకనిపించారు. ఇదేనియోజకవర్గంలోని పోలేపల్లిలో 80 శాతం వరకూ ఓట్లు పోలు అయ్యాయట.

జడ్చెర్ల నియోజకవర్గం క్రిదిశంకరంపల్లి గ్రామంలో 12 మంది ఓటర్లుమాత్రమే ఉన్నందున వారంతా కూడా జడ్చెర్లకే వచ్చి ఓట్లువేశారు.

నిజామాబాద్ జిల్లా యల్లారెడ్డిలో డిప్యూటీ స్పీకర్ శ్రీమతి సదాలక్ష్మితో రిపబ్లికన్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి పోటీ చేస్తున్నచోట్ల ఆధికంగానే ఓట్లు పోలైనాయి. మెదక్, నర్సాపూర్‌లలో 50 శాతం ఓట్లుపడ్డాయని తెలుస్తున్నది.

నల్గొండ జిల్లాలో 40 శాతం ఓట్లు పోల్

పురుషుల కన్నా స్త్రీలలో ఎక్కువ ఉత్సాహం

(మా విలేఖరి)

నల్గొండ, ఫిబ్రవరి 21

నల్గొండ జిల్లా అంతటా వివిధ నియోజకవర్గాలలో జరిగిన పోలింగు పరిస్థితినిబట్టి మొత్తము మీద 40శాతం ఓట్లు పోలియినట్లు అంచనా వేయబడుతున్నది- నల్గొండ స్థానికములో మాత్రము45శాతంఓట్లుపోలియ్యాయి.

కాంగ్రెసుకు అధిక మెజార్టీ ఓట్లు పోలియినట్లు తెలుస్తున్న యడవల్లి, తిప్పర్తి, పానుగోడు మున్నగుగ్రామాలలో 75 శాతము ఓట్లుకూడా పోలియ్యాయట- ఈదులూరు, కురుమర్రి, ముచ్చుగుండ్ల మున్నగు కొన్నిగ్రామాలలో కమ్యూనిస్టులకు పోలయినట్లు పెచ్చుగా ఉన్నాయని అంటున్నారు.

నల్గొండలో ముస్లిం స్త్రీలు ఎక్కువగా వచ్చి ఓట్లు వేశారు- పురుషులలో ఎక్కువ ఉత్సాహము కానరాలేదు- రాయగిరి ప్రాంతములో శ్రీ వెంకట్రామారావు (ఎం. పి) మొదటి ఓటువేశారు- నల్గొండలోని సెంట్రల్ ప్రయిమరీ స్కూలులో ఏర్పాటైన ఒక బూతులో మొత్తము 1100 ఓట్లకు 1015 ఓట్లు పోలియ్యాయి. .....

కోసిగిలో ఎన్నికల కొట్లాట

15 మందికి గాయాలు

ఆదోని, ఫిబ్రవరి 21

నిన్న సాయంత్రము కోసిగిలో కాంగ్రెసు అభ్యర్థి తరపున, స్వతంత్ర అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారపు ఊరేగింపులు తీయబడగా ఉభయ వర్గాల వారూ ఘర్షణ పడడముతో 15మంది గాయపడ్డారు-వారిని ఆదోని ఆసుపత్రిలో చేర్చారు-

కోసిగిలో కాంగ్రెసు అభ్యర్థితో ఇద్దరు స్వతంత్రులు పోటీచేస్తున్నారు

మార్చి 1న డా॥ గోపాలరెడ్డి డిశ్చార్జి

మద్రాసు, ఫిబ్ర 21

ప్రస్తుతం మద్రాసు జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేంద్ర మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి మార్చి 1న డిశ్చార్జి చేయబడుతారు. అదేరోజు బి. టి లో ఆయన నెల్లూరు వెళ్లుతారు. నెల్లూరులో నాల్గు దినాలుండి మార్చి 5న డా॥ గోపాలరెడ్డి ఢిల్లీకి ప్రయాణమౌతారు.

నేడు మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆయనను కలిసి పరామర్శించారు.

నిరాయుధీకరణ చర్చలు:

ఏప్రిల్ - మేలో అధినాయక సమావేశం

కృశ్చేవ్‌కు నెహ్రూసూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

జెనీవాలో నిరాయుధీకరణ చర్చలు కొన్ని వారాలు సాగినపిమ్మట ఏప్రిల్ నెల ఆఖరుకు అధినాయక నిరాయుధీకరణ చర్చలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని కృశ్చేవ్ లేఖకు జవాబుగా ప్రధాని శ్రీ నెహ్రూ సూచించారు.

కృశ్చేవ్‌కు శ్రీ నెహ్రూ పంపిన జవాబు నేడిక్కడ విడుదల చేయబడింది.

దేశంలో ఎన్నికలవల్ల ఆతరువాత మంత్రివర్గాలఏర్పాటు కార్యక్రమాల వల్ల తాను మార్చిలోగాని ఏప్రిల్‌లో కూడా దేశం విడిచివెళ్ళే అవకాశం ఉండదుకాబట్టి తనకు అనువుగా ఉండే సమయంలో అధినాయక చర్చలు ఏర్పరిస్తే తాను తప్పకుండా హాజరవుతానని శ్రీ నెహ్రూ రష్యా ప్రధానికి సూచించారు. ఈ ఎన్నికలవల్ల కాకపోతే తాను జెనీవా చర్చలకు హాజరయ్యేవాడినేననీ ఇప్పుడైనా తనకు వీలుండే సమయానికి అని నాయిదా పడేటట్లయితే హాజరు కాగలనని శ్రీ నెహ్రూ అన్నారు.

అణ్యరాజ్యసమితి నిరాయుధీకరణ సంఘం నుండి జూన్ 1 కి నివేదిక అందాల్సి ఉన్నందున ముందుగా కమిటీ సమావేశాలు కొన్ని వారాలు జరిగిన పిమ్మట ఏర్పడే రకరకాల చిక్కులు పరిష్కారాల యోచనలపై అధినాయక సమావేశం ప్రయోజనకారి కాగలదని శ్రీ నెహ్రూ అభిప్రాయం వెల్లడించారు. —...

జాన్‌గ్లెన్‌కు కృశ్చేవ్ అభినందనలు

మాస్కో, ఫిబ్ర 21

అమెరికా అంతరిక్ష యాత్రికుడు జాన్ గ్లెన్‌ను అభినందిస్తూ రష్యా ప్రధానికృశ్చేవ్ ఒకసందేశం పంపాడు.

రష్యా, అమెరికాలు తమ అంతరిక్ష ప్రయోగాల సమాచారాన్ని పరస్పర ప్రయోజనకరంగా వినియోగించుకోవచ్చునని కూడా కృశ్చేవ్ ఈ సందేశంలో సూచించాడు. ఈ విజయాన్ని ప్రచ్ఛన్నయుద్ధానికై వాడు కోరాదని ఆయన కోరాడు.

కృశ్చేవ్ తన సందేశాన్ని ప్రెసిడెంట్ కెన్నడీకి తంతి ద్వారా అందజేశాడు.

'నెహ్రూకు తప్పమరొకరికి ఓటువేయను'

ఓటు వేయకుండా తిరిగిపోయిన ముదుసలి మహిళ

వారణాసి, ఫిబ్ర 21

వారణాసి నియోజకవర్గంలో తాను ఓటుచేయవలసి ఉన్నచోట ప్రధాని శ్రీ నెహ్రూ పోటీ చేయడం లేదుకాబట్టి 60 సంవత్సరాలఒకముదుసలి స్త్రీ నేడు తాను మరింకెవరికీ ఓటు వేయనని చెప్పి ఓటు వేయకుండానే వెళ్ళిపోయింది.

ఆస్త్రీ స్థానిక వ్యాపారస్తుని ఇంట పనికత్తె. తాను నెహ్రూకుతప్ప ఇంకెవరికీ ఓటుచేయనని ఆమె చెప్పి పోలింగ్ బూత్ వద్దకురాగా ఆ నియోజక వర్గములో నెహ్రూ నిలబడలేదని తెలుసుకొని ఓటు వేయకుండానే తిరిగి వెళ్ళిపోయింది.

బ్యాలెట్ పెట్టెల భద్రతకై చర్యలు

రిటర్నింగ్ ఆఫీసర్లకు ఇవ్వబడిన ఆదేశాలు

హైదరాబాదు, ఫిబ్ర 21

పోలింగు ఆనంతరం బ్యాలెట్ పెట్టెల్నిగుడ్డల్లోగాని గోతంలోగాని పెట్టి సీలుచేయవలసిందనీ ప్రిసైడింగ్ ఆఫీసర్లు పోలింగు ఏజంట్లుసీళ్ళు వాడాలనీ రిటర్నింగు ఆఫీసర్లందరకూ ఆదేశాలిచ్చామని రాష్ట్రముఖ్య ఎన్నికల అధికారి శ్రీ కె. సుబ్బారావు నేడు విలేఖరులకు తెలిపారు.

బ్యాలెట్ పెట్టెలుఉంచబడిన గోదాములకు కూడా ఆయా అభ్యర్థులసీళ్ళు తాళాలకు వెయ్యాల్సిందిగా కూడా రిటర్నింగు ఆఫీసర్లను కోరారట.

బ్యాలెట్ పెట్టెల భద్రతవిషయమై ఎట్టి ఫిర్యాదూ లేకుండా జాగ్రత్తకై యీ చర్యలు ఉద్దేశించబడ్డాయి. బ్యాలెటుపెట్టెల భద్రతపట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని కమ్యూనిస్టు ముఖ్యులు శ్రీలాహోటి, శ్రీ కె.ఎల్. మహేంద్ర నేడు ముఖ్య ఎన్నికల అధికారిని కలిసి కోరిఉన్నారు.

.....

"శ్రీనాథ భారతము"

గ్రంథావిష్కరణ మహోత్సవము. 24వ తేదీ శనివారము సాయంత్రము 6 గంటలకు, వై. యం. సి. ఏ. హాలులో శ్రీ దేవులపల్లి రామానుజరావు (ఎం. పి) అధ్యక్షతన జరుగు మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఆవిష్కరిస్తారు. శ్రీ అబ్బూరి రామకృష్ణరావు, శ్రీ దాశరథి ప్రసంగిస్తారు.

బలరాంపూర్‌లో ఇరువురి మృతి

జనసంఘం, కాంగ్రెసు ఘర్షణలో 12 మందికి గాయాలు కూడా, కర్ఫ్యూ విధింపు

లక్నో, ఫిబ్ర 21

తూర్పు యు. పి లోని బలరాంపూర్ నియోజకవర్గంలో నేడు జనసంఘం, కాంగ్రెసు కార్యకర్తల మధ్య కొట్లాటల వల్ల యిద్దరు చనిపోయారు' 12 గురు గాయపడ్డారు.

ఒక పోలింగ్ స్టేషన్ వద్ద ఒకరికి కత్తిపోట్లుతగలడంతో కలవరంప్రారంభమై నగరమంతటా వ్యాపించినఅనేక చోట్ల కత్తిపోట్లనంఘటనలు జరిగాయి. దీనితో బలరాంపూర్‌లో నేటిసాయంత్రంనుండి కర్ఫ్యూ విధించబడింది. అనంతరం పోలీసు అధికారులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కేంద్ర రైల్వేలఉపమంత్రిషానవాజ్ ఖాన్ నిలిచిన నియోజక వర్గంలో 60 శాతం ఓట్లు పోలియ్యాయి. వారణాసిలో మాజీ యు.పి. ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ తన బ్యాలెట్ పత్రం పుచ్చుకోడానికై అరగంట సేపు క్యూలో నిలిచి ఉండాల్సివచ్చింది.

సూరత్ పార్లమెంటరీ నియోజకవర్గములో పోలింగు జరుగుతుండగా కాంగ్రెసు అభ్యర్థి కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి వలు పోలింగు కేంద్రాలను స్వయముగా వెళ్ళిచూశారు- గుజరాతు రాష్ట్రములో తొలిసారి ఎన్నికలు జరుగుతున్న నేడు కేంద్ర మంత్రులు నందా, మనూభాయిషాలు కూడా పోటీలో ఉన్నారు- మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ రాజకోట పార్లమెంటరీ సీటుకయి ముక్కోణపు పోటీలో నిలిచిఉన్నారు-

డార్జిలింగ్‌లో అనేక పోలింగు బూతులలో నూటికి నూరుపాళ్ళు ఓట్లు పోలియ్యాయి. — —

రంజాన్ ఆఖరు వరకు డచ్చివారికి గడువు

పశ్చిమ ఇరియన్‌పై సుకర్నో హెచ్చరిక

జకార్తా, ఫిబ్ర 21

ముస్లింలు ఉపవాస దీక్షలో ఉండే ప్రస్తుత రంజాన్ మాసం ముగిసేలోగా పశ్చిమ ఇరియన్ సమస్యపై ఇండొనీషియాతో చర్చలకు పూనుకోవలసిందిగా ఇండొనీషియా అధ్యక్షుడు సుకర్నో నేడు డచ్చి ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. పశ్చిమ ఇరియన్‌ను ఇండొనీషియాకు అప్పగించే ప్రాతిపదికపై చర్చలకు తాము సిద్ధమేననికూడా అతడన్నాడు.

ఖురాన్ ఉత్సవసందర్భంగా నేడు సుకర్నో మెర్దేకా భవనంలో ప్రసంగిస్తూ రంజాన్ ఆఖరయ్యేలోగా సంప్రదింపులకు డచ్చివారు పూనుకోకపోతే యీ సంవత్సరాంతం లోగా పశ్చిమ ఇరియన్ విముక్తికి ఇండొనీషియా ఏమైనాసరే ఇతర విధానాలకు పూనుకోగలదని కూడా హెచ్చరించాడు.

బ్రిటిష్‌గయానాలోని పీపుల్స్ ప్రొగ్రెసివ్ పార్టీ ప్రభుత్వం

రాజీనామా చేయబోదని డాక్టర్ జగన్ ప్రకటన

జార్జిటౌన్, ఫిబ్రవరి 21

బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టర్ జగన్ తమ పీపుల్స్ ప్రొగ్రెసివ్ పార్టీ ప్రభుత్వం రాజీనామా ఇవ్వబోదని స్పష్టం చేశాడు.

ఇప్పుడు సాధారణ సమ్మెగా వర్ణించబడేది అసలు సమ్మెకాదని యజమానులు లాకౌట్ చేసి తమపార్టీని గద్దె దింపించడానికి ఒత్తిడిని తేదలుస్తున్నారని ఈతను పత్రికలవారితో అన్నారు.

బదుగురు మరణించడానికిదారితీసిన ఇటీవలి సంఘటనలగూర్చి విచారణ జరిపేందుకు ఒక కమిషన్ గూడా నియమబడగలదని డాక్టర్ జగన్ తెలిపాడు. ఈ సంఘటనలు జరుగడానికి పోటార్ డాక్టీయర్, ఫోర్బస్ బర్న్‌హామ్ బాధ్యులన్నారు. బ్రిటిష్ గయానాలో శాంతిభద్రతల పరిపోషణకు అవసరమైనంత కాలం బ్రిటిష్ సైన్యాలు ఉండగలవని డాక్టర్ జగన్ సూచించారు.

రైల్వే పనివానికి జైలుశిక్ష

ప్రత్యేక పోలీసు సంస్థచర్య

హైదరాబాదు, ఫిబ్రవరి 21

దక్షిణ రైల్వేకు చెందిన స్టీమ్‌మన్ శ్రీ కె జనార్దన్‌కు బొగ్గు దుర్వినియోగంచేసి, శ్రీ టి రామచంద్రరావుకు దొంగతనంగా బొగ్గు అమ్మినందుకుగాను మూడుసెలలు కఠిన జైలు శిక్ష, పదిరూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించనిపక్షములో మరో పదిరోజులు కఠిన జైలుశిక్ష అనుభవించాలి. అయన మచిలీపట్నం ప్రధాన కార్యస్థానముగా గుడివాడలో నహాయక స్టీమ్‌మన్‌గా పనిచేస్తున్నాడు సికిందరాబాదులోగల ప్రత్యేకపోలీసు సంస్థ కేసులు విచారించే ప్రత్యేక న్యాయమూర్తి ఈ కేసు విచారించి శిక్ష విధించారు.

భారత ప్రభుత్వ దేశీయాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ప్రత్యేక పోలీసుసంస్థకు చెందిన హైదరాబాదు శాఖ ఈకేసు దర్యాప్తు జరిపింది.

సోషలిస్టుపార్టీవారిచే సోషలిస్టు అభ్యర్థి దిష్టిబొమ్మ దహనం

కాంగ్ర

భవనాలు మొదలైన వాటి వివాదాల పరిష్కారానికి మధ్యవర్తులు

హైద్రాబాదు, ఫిబ్రవరి 21

ఎన్నికలకు అవసరమయిన భవనాలు, వాహనాలు, పాత్రలు, జంతువులు మొదలయినవాటి విషయంలో ఈక్రింది రెండువిధాలవివాదాలుతలెత్తవచ్చు.

1. చెల్లించవలసిన నష్టపరిహారానికి సంబంధించిన వివాదాలు.

2. నష్టపరిహారం పొందడానికి అర్హత విషయములో గాని, నష్టపరిహారం మొత్తం విభజన విషయములో గాని తలఎత్తే వివాదాలు.

చెల్లించవలసిన నష్టపరిహారం విషయములో ఏదయినా వివాదం వచ్చినపుడు, అసంతృప్తి చెందినవ్యక్తి తన ఇష్టమైతే ఆ విషయాన్ని ఒక మధ్యవర్తికి తెలుపుతూ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోవాలి. దానిమీదట ప్రభుత్వం ఈ విషయాన్ని ఒక మధ్యవర్తికి పదులుతుంది. నష్టపరిహారము పొందే అర్హత విషయంలో గాని, నష్టపరిహార మొత్తం విభజన విషయంలో గాని వివాదం వచ్చినపుడు ఏ వ్యక్తి నుంచి దరఖాస్తు లేకుండానే ప్రభుత్వం దాన్ని ఒక మధ్యవర్తికి నివేదింపవచ్చు. ఏతగాయిదానయినా ప్రభుత్వం మధ్యవర్తి నిర్ణయానికి పదలలోయేప్పుడు ఆ మధ్యవర్తిని నియమిస్తూ ప్రభుత్వం ఒక నిర్దిష్టమయిన ఉత్తరువు చేస్తుంది. ఇటువంటి వివాదాలు వచ్చినప్పుడు పైన తెలిపిన భవనాలు మొదలయినవి వున్న ప్రాంతాలలో సివిల్ వ్యవహారాలను నిర్వహించే సబ్-జడ్జిని మధ్యవర్తిగా నియమించవలెనని ప్రభుత్వం హైకోర్టుతో సంప్రదించినిశ్చయించింది సబ్-జడ్జీలు లేని జిల్లాలలోను, ఈ సివిల్ వ్యవహారాలను నిర్వహించని సబ్-జడ్జీలున్న ప్రాంతాలలోను ఆ జిల్లాకు సంబంధించిన జిల్లాజడ్జిని మధ్యవర్తిగా నియమిస్తారు.

ఒకస్థలం, శకటం, పాత్ర లేక జంతువు విషయములో నిర్ణయించిన నష్టపరిహారానికి సంబంధించిన వివాదాన్ని మధ్యవర్తికి విన్నవించుకొనే దరఖాస్తు, నష్టపరిహార మొత్తాన్ని నిర్ణయించిన తేదీకి 14 రోజులలోపున సమర్పింపబడాలి- అయితే ఈ నష్టపరిహార నిర్ణయం అందుకు సంబంధించిన వ్యక్తి లేక యజమాని దగ్గరలేనప్పుడు జరిగితే, ఆ నిర్ణయం అవ్యక్తికి తెలియచేయబడిన తేదీ నుంచి 14 రోజులలోపున పై దరఖాస్తు సమర్పింపబడాలి ఒక వ్యక్తి లేక సంస్థ తమ నిమకు సంబంధించిన ఆస్తిలోని అంశాలన్నిటి విషయంలోను- అదే జుడిషియల్ అధారిటీకి చెందిన మొదటిస్థలంలో వుండి అదే రిక్విజిషనింగ్ అధికారిచే స్వాధీనపరచు కోబడినటువంటివి- ఒకే దరఖాస్తును సమర్పించటం సాధ్యమయితే, ఆ వ్యక్తి లేక సంస్థ ఒకే దరఖాస్తును పెట్టుకోవచ్చును. యితర సందర్భాలలో, నష్టపరిహారం నిర్ణయమయిన ప్రతి సందర్భానికి విడివిడిగా దరఖాస్తు పెట్టుకోవాలి- మధ్యవర్తిని కోరే ప్రతి దరఖాస్తులోను, రిక్విజిషనింగ్ ఆఫీసర్, స్వాధీన పరచుకునేటప్పుడు అస్తులు వున్నస్థలం లేకస్థలాల వివరాలు, అట్టిప్రాంతం పైమూలులనలు అధికారంగల సబార్డినేట్ జడ్జి లేక యితర న్యాయాధికారులకు సంబంధించిన వివరాలు- దరఖాస్తు చారుతకి తెలిస్తే- పేర్కొనబడాలి.

నిజామాబాద్ జిల్లాపరిషత్ అధ్యక్షుని ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్రవరి 21

నిజామాబాదు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చౌటుపల్ల హనుమంతరెడ్డి ఎం. ఎల్. సి. నిన్న ఒక ప్రకటనచేస్తూ అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఎప్పుడూ పని చేయలేదని పేర్కొన్నారు.

పైగా కాంగ్రెస్ విజయానికి తన సాయశక్తులా ప్రయత్నిస్తానని అన్నారు.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

ఇండియన్ రైల్వేల చట్టపు 55 మరియు 57 సెక్షన్ల ప్రకారం హైదరాబాద్ గుడ్స్‌షెడ్ వద్ద గల నోటీసు బోర్డుపై ప్రదర్శించబడిన జాబితాలో చూపబడిన హైదరాబాద్ గుడ్స్‌షెడ్ నందు బేవారసులనట్టివి మరియు సంబంధించనట్టి వస్తువులు భారతాధ్యక్షుని తరఫున హైద్రాబాద్ గుడ్స్‌షెడ్ నందు 11-3-62 ఆదివారం ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలములో అమ్మబడును. వేలమునకు వుంచబడిన వస్తువుల పరిమాణము, రకము సరైనవని రుజువుచేయుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. మరియు వేలము నుండి వస్తువుల తొలగించుటకు హక్కు గలిగియున్నారు. వేలమునకు గల వస్తువులను 10-3-1962 శనివారం ఉదయం 11-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 3-0 నుండి 5-0 గం॥ మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

ప్లవ సం॥ మాఘ బ॥ తదియ
రా 2-37 ఉ ఘ ప 1-36
రా వ 11-1 మొ: 12-49 వరకు
(శాలివాహన శకము: 3-12-1883)
22-2-1962 గురువారము

"బ్రాహ్మణునకుం బ్రధానవర్తనము నిమ్ము నిర్మలజ్ఞానయుక్తుఁడై కర్మసమితి నలఘు నిష్ఠమెఁ జలుపంగ వలయు దానసంశయము లెల్లఁ బాయుఁ బ్రసాదమొందు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

నెం. 35280

22 ఫిబ్రవరి 1962

గురువారము

పాకిస్తాన్‌లో నిరంకుశ ప్రభుత్వము

—○—

పాకిస్తాన్ అవతరించి యిప్పటికి పదునైదు సంవత్సరాలు గడచిపోయినవి. ఈ పదునైదు సంవత్సరాలలో యేరంగములోను పాకిస్తాన్ చేసిన అభివృద్ధి అవంతయును కనుపించలేదు. పాకిస్తాన్ అవతరణమే విద్వేషపూరిత వాతావరణములో జరిగినది. చరిత్రను, సాంప్రదాయములను ధిక్కరించి ముస్లిములు వేరు జాతియను సిద్ధాంతమును లేవదీసి, సామ్రాజ్యతత్వశక్తి పూరితులతో సహకరించి దేశమును రెండుతునకలుగా వించుటతో పాకిస్తాన్ అవతరించినది. దేశ విభజనతో యీ విషప్రచారము, యీ విద్వేషము అంతరించునని ఆశించినవారికి పూర్తిగా ఆశాభంగమైనది. నాటినుండి నేటివరకు పాకిస్తానులో భారత విద్వేష ప్రచారము దినదినము పెరుగుచునే యున్నదిగాని తగ్గుటలేదు.

పాకిస్తాన్ జనకుడు జిన్నా మహాశయుడు. ఆయనగవర్నరు జనరల్‌గా, నవాబ్ జాదాలియాఖతలీఖాన్ ప్రధానిగా పాకిస్తాన్ యేర్పాటు జరిగినది. కొద్దికాలములోనే జిన్నా మరణించినాడు. నవాబు జాదాలియాఖతలీఖాన్ హత్యచేయబడినాడు. తరువాత పదిప్రభుత్వాలు మారినవి. ఖాజా నాజిముద్దీన్, ఫిరోజ్ ఖాన్‌నూన్, సుహ్రావర్దీ ప్రభృతులు పాకిస్తానుకు సరియైన నాయకత్వమును యిచ్చుటలో పూర్తిగా విఫలులైనారు. ఈ నాటివరకు అక్కడ ఒక్క పర్యాయమైనను సాధారణ యెన్నికలుజరుగలేదు. పదునైదు సంవత్సరాలు గడచినప్పటికిని పాకిస్తాన్‌కు రాజ్యాంగ చట్టము నిర్ణయించబడలేదు. పాకిస్తాన్ అధినేతలు గావించుచున్న ప్రకటనల ప్రకారము ఒకటి రెండు నెలలలో వారు ప్రకటించనున్న రాజ్యాంగములో ప్రజాస్వామికానికి యేమాత్రమును స్థానముండునని తోచుటలేదు. నేతిబీరకాయలో నేయి యెంతయో అయూబ్‌ఖాన్ అధ్వర్యమున సిద్ధమగుచున్న రాజ్యాంగములో గూడ ప్రజాస్వామికము గూడ అంతే యుండగలదని ఊహించవచ్చును.

పాకిస్తాన్‌లో యెన్ని ప్రభుత్వాలు మారినప్పటికిని భారతదేశముపట్ల ఆ ప్రభుత్వాలు అనుసరించు విధానాలలో మార్పు మాత్రము కనుపించుట లేదు. భారత విద్వేషముతో అవతరించిన పాకిస్తాన్ ఆంతరంగిక, విదేశాంగ విధానాలకు యీనాటివరకును భారత విద్వేషమే ప్రధానప్రాతిపదికయైయున్నది. అక్కడి ప్రజలను భ్రమపెట్టి, ఉద్రేకపరచి, తమ అసమర్థత మీద, అశక్తతమీద, లోపముల మీద, తప్పటడుగులమీద దేశ సమస్యలను పరిష్కరించుటలో వైఫల్యముమీద పరదావేయుటకు భారత విద్వేష ప్రచారమును పాకిస్తాన్ ప్రభుత్వాలు ఉపయోగించుకొనినవి. సైనిక కూటాలలోను, రక్షణ సంధులలోను ప్రవేశించి అందువలనసంపాదించిన ధనమును, సైనికశక్తిని భారతదేశానికి వ్యతిరేకముగా ఉపయోగించుట పాకిస్తాన్ దేశముఉద్దేశ్యమైయున్నది. విదేశాలనుండి సంపాదించినఆయుధ సామగ్రిని భారత దేశముమీద ప్రయోగించగలనని పాకిస్తాన్ బెదరించుచున్నది. ఈఆర్భాటాల వలన, యీ బెదరింపుల వలన పాకిస్తాన్ సమస్యలు పరిష్కారము కాజాలవు. గడచిన పదునైదు సంవత్సరాలలో పాకిస్తాన్ సాధించిన ప్రగతి, పాకిస్తాన్ ప్రజలకు కలిగిన మేలు శూన్యమనియే చెప్పవలెను. అరచేత వైకుంఠమును చూపించుట సాధ్యముకాదు. భారత దేశమును ద్వేషించుట వలన సమస్యలు పరిష్కారము కాజాలవు. పాకిస్తాన్ పట్ల భారతదేశము సదా ఉదారముగనే వ్యవహరించినది. కాని యీ ఔదార్యము బూడిదలో పోసిన పన్నీరయినది. పాకిస్తాన్ పట్ల భారతదేశము గట్టిగా వ్యవహరించ వలసియుండును. పాకిస్తాన్ ప్రభుత్వము ప్రపంచమును యెల్లకాలము మోసగించజాలదు. ఇప్పటివరకు పాకిస్తాన్ పట్ల సానుభూతి, పక్షపాతము కలిగిన దేశాలుగూడ పాకిస్తాన్ దురుద్దేశాలను, భారత వ్యతిరేక విధానాలను గుర్తించినట్లు నిదర్శనాలు కనుపించుచున్నవి.

సైనిక బలముతో పాకిస్తాన్ ప్రభుత్వమును స్వాధీనము కావించుకొన్న అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ అధ్యక్షపదవిని ఆక్రమించి రెండు సంవత్సరాలు గడచుచున్నవి. దమన నీతితో పరిపాలించుచున్న అయూబ్‌ఖాన్ యేయొక సమస్యను గూడ పరిష్కరించలేక పోయినాడు. తన నియంతృత్వమును పాకిస్తాన్‌లో స్థిరీకరించుకొనుటఒక్కటే అయూబ్‌ఖాన్ ఆశయమైనట్లు స్పష్టమగుచున్నది. సైనిక నియంతృత్వము కొన్ని అసాధారణ పరిస్థితులలో స్థాపితమైనప్పటికిని అది యెక్కువ కాలము కొనసాగుట అభిలషణీయముకాదు. సైనిక ప్రభుత్వము ప్రజలశ్రేయస్సునకు అనుగుణమైనదికాదు. సైనిక ప్రభుత్వమును యే ప్రజలును సహించజాలరు. అందులోను ప్రజల ప్రాథమిక హక్కులను సంపూర్ణముగ అణగద్రొక్కి కట్టిలేని కరడు గట్టిన నిరంకుశ ప్రభుత్వమును పాకిస్తాన్‌లో శాశ్వతముగ నెలకొల్పుటకు పన్నాగములు పన్నుచున్న అయూబ్‌ఖాన్ చర్యలను సహించు ఓపిక పాకిస్తాన్ ప్రజలకుగూడ నశించినదని వెల్లడి యగుచున్నది. సుహ్రావర్దీ ప్రభృతులు సైనిక పరిపాలనకు స్వస్తి చెప్పుటకు చేసిన ప్రయత్నాలు, దాని ఫలితముగవారు చెరసాలలకు పంపబడుట పత్రికా పాఠకులకు తెలిసిన సత్యమే. లండనులో నూర్లకొద్ది పాకిస్తానీయులు గావించిన ప్రదర్శనలు, ఆ సందర్భమున జరిగిన ప్రసంగాలు, విశేషించి లండను లేబర్ నాయకుల ప్రసంగాలుపత్రికలలో ప్రకటితమైనవి పాకిస్తాన్‌లో ప్రజాస్వామికప్రభుత్వమును త్వరగా నెలకొల్పవలసిన అవసరము కలదు. అంతేకాదు పాకిస్తాన్ విధానములలోఆరోగ్యకరమైనమార్పులు వచ్చుట మిక్కిలి అవసరము.

శాంతియుత పద్ధతులద్వారా సమస్యల పరిష్కారం

చైనా - పాకిస్తాన్ దురాక్రమణల గూర్చి ఇండియావైఖరి స్పష్టీకరణ

అకోలా, ఫిబ్రవరి 21

నిన్న మధ్యాహ్నం ఇక్కడజరిగిన ఎన్నికల ప్రచార సమావేశములో ప్రసంగిస్తూ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ భారతదేశంపై చైనా జరిపిన దురాక్రమణ చానిని మిగతా ఆసియా రాజ్యాలనుండి దూరంచేసిందని ఆసియా ఐక్యతకు అభివృద్ధికి చైనా విఘాతంగా పరిణమిస్తున్నదని తెలిపారు.

చైనా వార్సా ఒప్పంద రాజ్యాల నుండి గూడా ఏకాకిగా అయిందని మీనన్ వివరించారు. భారతభూభాగం పయి పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను ప్రస్తావిస్తూ భారత ప్రభుత్వం ఈవివాదాల నన్నింటిని శాంతియుతంగానంప్రదింపుల ద్వారా పరిష్కరింపదలుస్తున్నదని ఇవి జరిపిన దురాక్రమణల భాగీ చేయించడానికి భారత దేశం యుద్ధానికి దిగబోదని చెప్పారు.

"శాంతిశక్తులుబలపడటాన్నే భారత దేశం కోరుతున్నదన్నారు వీరు మన దేశంలోకోట్లకొలదిప్రజలున్నారు. మన సాధన సంపత్తి పరిమితమయినది. ఈపరిస్థితులలో దేశాభివృద్ధికి మనశక్తి యుక్తుల వినియోగించవలెనే కాని ఘర్షణలకు దిగరాదు" అని అన్నారు మీనన్. మనదేశం సోషలిస్టుపంథాలో నడుస్తున్నదన్నారు.

.....

భారత విమానదళం

8 లేక 5 యేండ్లలో స్వయంసమృద్ధి సాధించగలదని ఏర్ వైస్ మార్షల్

మద్రాసు, ఫిబ్ర 21

వచ్చే 8 లేక 5 సంవత్సరాలలో భారతీయ విమానదళం స్వయం సమృద్ధినిసాధించగలదని ఏర్ వైస్ మార్షల్ హర్జిందర్ సింగ్ నిన్న యిచట అన్నారు.

ఆవడివిమానదళస్టేషన్‌లో విమానదళాధికారులు, సైనికుల సమావేశములో ప్రసంగిస్తూ భారతదేశం ఇతర దేశాలకు విమానాల నెగుమతిచేయు దినంత్వరలోరాగలదని అన్నారు. అట్టి విమానాలు మిక్కిలి నాణ్యతగలవై యుండి మంచిగిరాకీ కలిగియుంటవని ఆయన చెప్పారు.

భారతదేశంలోఉత్పత్తిచేసినఅన్‌రో 748 విమానం మాత్రమేగాక భారతీయ సాంకేతికుల నిపుణతకు నిదర్శనమని ఆయన తెలిపారు. భారత సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, పైలెట్లు ప్రపంచంలో ఉత్తములని ఆయన చెప్పారు.

దేశరక్షణకు బలియమైన విస్తృత విమానదళమవసరం. కనుక విమానాలను, రాడార్ సెట్లను, ట్రాన్స్‌మిటర్లను, రిసీవర్లను, యితరపరికరాలను నిర్మించి స్వయంసమృద్ధి సాధించుటకు విమానదళము కృషిచేయుచున్నదని వైస్‌మార్షల్ చెప్పారు. ఈ విధమైన అభివృద్ధి సాధించుటకు రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ముఖ్యకారకుడని హర్జిందర్ సింగ్ అన్నారు.

పిల్లల ఆర్టు పెయింటింగ్ పోటీలు

హైదరాబాదు, ఫిబ్ర 21

అంతర్జాతీయ పిల్లల ఆర్టు మరియు పెయింటింగ్ పోటీలు మాస్కోలో త్వరలోనే నిర్వహించబడుతాయి. పిల్లలసంస్థలు, 75 దేశాలనుండి ఈపోటీలలో పాల్గొనబోతున్నవి.

ఈ పోటీల్లో పాల్గొనదలచినవారు తమ పిల్లలు వేసిన పెయింటింగులు, డ్రాయింగ్ పోస్టర్లు, నమూనాలు మొదలగు వాటిని "చిల్డ్రన్స్ లీగ్, హెడ్ క్వార్టర్సు, అజంజాహీ రోడ్, కాచీగూడా" అడ్రసుకు మార్చి నెల వరకు పంపించాలి.

కొండమడ్గులో వడగండ్ల వర్షం

భువనగిరి, ఫిబ్ర 21

దివి. 18-2-62 ఆదివారం పగలు 2 ఘంటలకు గాలిదుమారముతో పెద్ద పెద్దరాళ్ళుపడి గ్రామంకూలీలుపశుకులు కాపర్లు ఆడవిలో ఉండేవారి పైరాళ్ళధికముగాపడి కొందరుమాట్లాడే పరిస్థితిలోలేకుండిరి. వరిసెండ్లు- అముదపు సెండ్లు-పూర్తిగా చెదిపోయినవి. 8 పశువులు 50 గొర్రె మ్యాకలు 1 గుర్రంతక్కకు మించినతోళ్ళుకొంగలు ఎన్నోచనిపోయినవి. చెట్లుమామిడిమరి చింతలు-తుమ్మలు-తాళ్ళు- యెక్కడి కక్కడకూలి చాలా భీభత్సము జరిగినది ఆయుండేపశువులమేతకు దుర్లభముగా ఉన్నది. కనిష్టము మా గ్రామానికి యెనభయివేలు నష్టముఅయినది.

మరికొందర్ని రోదసిలోకిపంప యు.ఎస్. ఆలోచన

కేప్‌కానవరాల్, ఫిబ్ర 21

భూమిచుట్టూ మూడు వేర్వేరు వలయాలలో రోదసిలోనికి ముగ్గురిని పంపుటకుయునైటెడ్ స్టేట్సుఏర్పాట్లు చేస్తున్నది. ఐతేఈ ప్లానులు ఈసంవత్సరములోగాని లేక నూత్నసంవత్సరారంభంలోగాని అమలులోనికి రావు.

మధ్యప్రదేశ్‌లో మూడవనాటి పోలింగు

భోపాల్, ఫిబ్రవరి 21

మధ్యప్రదేశ్‌లో ముప్పది అసెంబ్లీ నియోజకవర్గాలు పదకొండు లోకసభ నియోజకవర్గాలలో నేడు 3వ రోజు పోలింగ్ మొదలైంది.

నేటి పోలింగ్‌లో పదకొండు జిల్లాలలోని దాదాపు 17 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఈరోజు పోలింగ్ జరుగుతున్న నియోజకవర్గాలలో అసెంబ్లీ స్థానాలకు 195 మంది లోకసభ సీట్లకు 48 మంది పోటీ చేస్తున్నారు నేటి పోలింగ్‌తో ఈ రాష్ట్రము లోని 15869404 ఓటర్లలో దాదాపు 4) శాతము తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అవుతుంది. ఈ మధ్యాహ్నమువరకు అందినవార్తలు అంతటా ప్రశాంతముగానే పోలింగు జరుగుతున్నటుల తెలుపుతున్నవి.

.....

బిహార్‌లోని 17 జిల్లాలలో పోలింగు

పాట్నా, ఫిబ్రవరి 21

బిహార్‌లోని 17 జిల్లాలలోని 81 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగు ప్రశాంత వాతావరణములో నేటి ఉదయము ప్రారంభమయింది. గత మూడురోజులనుండి ఇక్కడ తుఫాను ఉరుములతో వాతావరణము సరిగా లేకుండెను. 81 అసెంబ్లీ నియోజకవర్గాలనుండి 872 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీటిలో 51 పార్లమెంటరీ నియోజకవర్గాలు కూడా కలవు.

శ్రీకృష్ణమీనన్ పై సాగుతున్న వ్యతిరేకప్రచారాన్ని నమ్మకండి

ఉత్తర బొంబాయి ఓటర్లకు శ్రీ యు. ఎన్. ధేబర్ విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్ర 21

అఖిలభారత కాంగ్రెసుమాజీఅధ్యక్షులు శ్రీ యు. ఎన్. ధేబర్ ఉత్తర బొంబాయి పార్లమెంటు నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలందు గత రాత్రి జరిగిన కాంగ్రెసు యెన్నికల సభలలో ప్రసంగిస్తూ దేశసరిహద్దులలోని చైనా దురాక్రమణను అరికట్టు చర్యలు తీసుకొనే విషయం కాంగ్రెసు పార్టీకి సంబంధించిన సమస్యలని, భారతదేశ సరిహద్దులను పరిరక్షించేబాధ్యతలు ఒక్కరక్షణ మంత్రిదే కాదన్నారు. కేంద్ర మంత్రి వర్గంతోపాటు దేశప్రజలు విదేశాల దురాక్రమణ చేయకుండా దేశాన్ని పరిరక్షించుటకు సమైక్యకృషి చేయవలసిన అవసరమున్నదని ఆయన చెప్పారు.

కృష్ణమీనన్ కమ్యూనిస్టులకు అనుకూలుడని ఆయన ఎన్నికలలో గెలిస్తే ఆయనద్వారా కమ్యూనిజంవ్యాపించి భారతదేశంచైనాకుదాసోహమంటుందనివచ్చిన ఆరోపణలను శ్రీ ధేబర్ సభలో ఖండించారు

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు యెన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయుటకు శ్రీ కృష్ణమీనకు పార్టీటికెట్టు ఇచ్చిందని ఆయన చెప్పారు.

శ్రీ కృష్ణమీనన్‌కు వ్యతిరేకంగా సాగుతున్నప్రచార ప్రభావానికిలోను కావద్దని ఉత్తరబొంబాయి నియోజకవర్గ ఓటర్లకు శ్రీ ధేబర్ విజ్ఞప్తిచేస్తూ యిక్కడపార్లమెంటు నియోజకవర్గములో జరుగుతున్న పోటీ ప్రాముఖ్యాన్ని వివరించారు. పార్లమెంటు కాంగ్రెసు పార్టీలోకృష్ణమీనన్ ప్రముఖసభ్యులని పేర్కొంటూ కమ్యూనిజాన్ని నిరోధించడానికికృషి చేయుటలో ఏఇతర జాతీయభావాలు కలిగిన రాజకీయ పక్షానికి కాంగ్రెసు పార్టీ తీసిపోదని దానిలోవున్న ప్రతి సభ్యుడు కమ్యూనిజంవ్యాప్తికి మనసా వాచావ్యతిరేకత తెలియజేస్తాడనిఅది వ్యాప్తి చెందుతుంటే చూస్తూవూరుకోడని శ్రీ ధేబర్ సభలో స్పష్టంచేశారు.

కమ్యూనిస్టులను విమర్శించేవారు కృష్ణమీనన్‌ను కమ్యూనిస్టుగాను కమ్యూనిస్టుల కనుకూలుడుగా నుచేస్తున్న వర్ణనలు సత్యదూరమైన విషయాలనిపేర్కొంటూ ఆయన వాటిని ఖండించారు.

దేశంలోని యితర ప్రముఖ కాంగ్రెసు నాయకుల మాదిరిగానే రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గత 30 యేండ్లుగా ప్రధాని నెహ్రూకు సన్నిహిత అనుచరుడుగా వుంటున్న వ్యక్తి ఆయన కమ్యూనిస్టుగాను, కమ్యూనిస్టులకు అనుకూలుడుగాను చిత్రించటం (పేర్కొనటం)లో అరంలేదన్నారు శ్రీ ధేబర్.

త్రిపురలో పోలింగు

అగర్తలా, ఫిబ్రవరి 21

దేశముతోపాటు, కేంద్ర పాలిత ప్రాంతమగు త్రిపుర జనరల్ ఎన్నికలలో నేడు పాల్గొన్నది. ఇది 28వ రాష్ట్రము. త్రిపుర ప్రాంతీయ కౌన్సిల్ 30 నియోజకవర్గాలలో పోలింగు నేడు ప్రారంభమయినది. 2 లోకసభ స్థానాలగుత్రిపురాతూర్పు(రిజర్వుడు), త్రిపురా పశ్చిమ (జనరల్) లలో 4,74,902 మంది ఓటర్లు కలరు. చురుకుగా ప్రశాంతముగా పోలింగ్ జరుగుతున్నదని, పైలెట్ ప్రాంతాలలో మాత్రము కొద్ది మందకొడిగా ఉన్నదని వార్తలు వస్తున్నాయి. లోకసభ స్థానాలకు 7 గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 28 కౌన్సిల్ స్థానాలకు 88 మంది అభ్యర్థులు రంగములో ఉన్నారు

—...

అమెరికన్ ప్రముఖులతో శ్రీ కొవ్విడి సూర్యప్రకాశరావు ఇంటర్వ్యూ

విజయవాడ, ఫిబ్ర 21

అఖిలభారత మానవసేవక్ సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొవ్విడి సూర్యప్రకాశరావు, అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడి స్పెషల్ అసిస్టెంట్ ప్లెసింజర్‌తోను, అమెరికన్ ఆహార శాఖాధికారి జార్జి యం సిగవర్నన్‌తోను యీ నెల 18న మద్రాసులో చర్చలు జరిపారు. శ్రీ ప్రకాశరావు డైరెక్టర్ యం. సి. గవర్నన్‌ను జనాభా, సహజ సంపదలు అనుకూలముగావున్న దేశాలలోను అవిరెండులేని దేశాలలోను నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు మీరు చెప్పే సలహా యేమిటని అడుగగా వివిధ రకాలైన ఆహార సరఫరాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆయా ప్రభుత్వాల సహాయసహకారాలతో అమలు పరచి సహకరిస్తామని యింకా తమ దేశంలో నిరుద్యోగసమస్య అపరిష్కృతంగా నిలచివుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. అమెరికన్ ప్రజలకు బియ్యంకూడ కొద్ది కాలంలో ఆహార వస్తువుగా సరఫరా చేయబడతాయన్నారాయన.

శ్రీ సూర్యప్రకాశరావు అడిగిన ఒకప్రశ్నకు కెన్నెడి స్పెషల్ అసిస్టెంట్ యిచ్చిన జవాబులో యు.ఎన్. ఓ. లేక్ సక్సెస్ ప్రాంతంలోనే కాక భారతదేశంలోని లేక్ మానససరోవర్ ప్రాంతంలోను తదితర దేశాలమొత్తం యూనిట్ సెషన్సు పెట్టాలన్న ప్రతిపాదన భవిష్యత్తులో తీరని సమస్యగా నిలిచిపోయిందన్నారు.

రాజస్థాన్‌లోని ముఖ్యపట్టణాలలో పోలింగ్

జైపూర్ పార్లమెంటు స్థానానికి 11 గురి పోటీ

జైపూర్, ఫిబ్రవరి 21

రాజస్థాన్‌లో నేడు పోలింగ్ మూడవరోజు. ఈనాడు పది ఇతర జిల్లా పట్టణాలతోపాటు జైపూర్‌లో పోలింగ్ మొదలయింది.

రాజస్థాన్‌లోని పదిమిలియన్ ఓటర్లలో ఈనాడు మూడింట ఒకవంతు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. 45 అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగను 27నియోజకవర్గాలలో పాక్షికంగాను ఈనాడు పోలింగ్ జరుగుతుంది. జైపూర్ పట్టణంలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. అవి కిషన్‌పూర్, హవా మహల్, జమూబజారు, వలు పోలింగు స్టేషన్‌లలో ఈ మధ్యాహ్నంవరకు అధికంగానే పోలింగు జరిగింది. స్త్రీ పురుష ఓటర్లు దీర్ఘమైన క్యూలలో నిలబడి ఓట్లు వేయడానికి ఉత్సాహంతో ముందుకు వచ్చారు. జైపూర్ పట్టణంలోని నియోజకవర్గాలు పులేరా గ్రామీణ నియోజకవర్గంకలిపి జైపూర్ పార్లమెంటరీ నియోజకవర్గమవుతుంది. ఈ పార్లమెంటు నిటుకు మహారాణి గాయత్రీదేవి (స్వతంత్ర) శారదా భార్గవ (కాంగ్రెస్) మరో తొమ్మిది మంది పోటీ చేస్తున్నారు.

.....

మరో 15 పార్లమెంటు నియోజకవర్గాలకు ఒరిస్సా పోలింగు విస్తరణ

కటక్, ఫిబ్రవరి 21

ఒరిస్సాలో పోలింగు నేడు మరో 15 పార్లమెంటరీ నియోజకవర్గాలకు విస్తరింపబడింది. గత సోమవారం రెండింటిలో పోలింగు ప్రారంభమైంది. వీటన్నిటిలో పోలింగు పాక్షికంగానే జరిగింది.

కేంద్ర మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, ప్రజా సోషలిస్టుపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ నరేంద్రజాఢ్ ద్వివేది, ఒరిస్సా కమ్యూనిస్టు నాయకుడు ప్రాణబాధ్ పట్నాయక్ యీరోజు పోలింగు జరిగిన నియోజకవర్గాలలో ముఖ్యులు.

.....

జమ్ములో బ్యాలెట్ పెట్టెల భద్రతకై కొత్తపద్ధతి

చీఫ్ ఎన్నికల కమీషనర్ నిర్ణయం

జమ్ము, ఫిబ్ర 21

జమ్ములో ఈ నెల 24న జరిగేఎన్నికల్లోవాడే బ్యాలెట్ పెట్టెల భద్రతకై ఒక కొత్తపద్ధతిని చీఫ్ ఎన్నికలకమీషనర్ శ్రీ వి. కె. సుందరం వివిధరాజకీయ పక్షాలతో చర్చల అనంతరం నిర్ణయించారు.

ప్రజా పరిషత్తువారు బ్యాలెటు పెట్టెలు సీళ్లు విప్పకుండానే మూతలు తీయవచ్చునని నిన్న ప్రదర్శించడంతో ఆ విషయమై పరిశీలనకు శ్రీ సుందరం నేడిక్కడికి వచ్చారు. ఈ పెట్టెల విషయంలో అనుసరింపబడే పద్ధతిఇది:

పోలింగ్ ప్రారంభంలోనే ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అభ్యర్థుల పోలింగు ఏజంట్లు సంతకాలు చేసిన కాగితపుముక్కలు బ్యాలెట్ పెట్టెలపైన అవి చించివేతప్పు మూతతీసే వీలులేనట్లుగా అంటిస్తారు పోలింగు అనంతరం ప్రతి బ్యాలెట్ పెట్టెను ఒక గుడ్డలోచుట్టి ఆ మూటకు సీళ్ళువేస్తారు. ప్రతి పోలింగు స్టేషనుకుచెందిన యీ మూటలన్నీఒక గోతంలోవేసి సీలుచేస్తారు; పోలింగు ఏజంట్లుకూడా తమసీళ్ళు వేయవచ్చు

.....

52 గుజరాత్ విధానసభా స్థానాలకు పోలింగు పూర్తి

మిగిలిన వాటికి 23, 25న పోలింగ్

అహమదాబాద్, ఫిబ్రవరి 21

గుజరాత్ రాష్ట్రములో 52 విధానసభా స్థానాలకు 22 కుగాను 21 పార్లమెంటు స్థానాలకు పాక్షికముగాను పోలింగు జరిగింది. ఇచటి కందిన సమాచారాన్నిబట్టి ఉదయమునుండి పోలింగు చురుకుగా సాగిందని తెలియుచున్నది.

ఈ రాష్ట్రములో మొత్తము 154 విధానసభా నియోజకవర్గాలున్నవి. యీనెల 23, 25 తేదీలలో అన్ని నియోజకవర్గాలలోపోలింగు పూర్తవుతుంది.

1960 లో ఏకభాషా రాష్ట్రయేర్పాటు జరిగిన తర్వాత గుజరాతులో యెన్నికలు జరుగుట యిదే ప్రథమం.

లేఖిపాళికం

యథార్థాంశాలు

ఆర్యా!

ప్రతిసారీ జరుగుతున్నట్లు శాకపోయినా ఒక రకంగా ఈ సంవత్సరము అభ్యుదయోత్సవాలుజరిగాయి. రెండవరోజు జరిగిన సభకు వాఙ్మయ మహోధ్యక్ష వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారుఅధ్యక్షతవహించారు. కార్యకర్తలలో ఒకరు గోపాలకృష్ణయ్యగారిని, శ్రీ వి. రామరాజుగారిని వేదిక మీదకు ఆహ్వానించారు. రామరాజుగారు మొదట కొన్నిమాటలు చెప్పారు. చందావుస్తకాలు కొందరు వ్యక్తులవద్ద నున్నవని అవి ఎవరెవరి దగ్గర నున్నవి, అవి ఏమైనది ఎవరో ఒకరిపేరుచెప్పి వారు వచ్చినతరువాత మీఅందరిముందు తెలియజేస్తారని చెప్పారు. ఆతరువాత వడ్లమూడి వారిని సభికులపరిచయంచేస్తూ ఆయన పరిశ్రమ గురించి సాహితీపరులకు చెప్పారు. తరువాత గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షోపన్యాసం చేస్తారుఅని అన్నారు. అభ్యుదయోత్సవాల సంఘ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం ఫిబ్రవరి 23

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: శ్రీ వేంకటేశ్వర గద్యము. తొలుపు 6-55 కార్యక్రమ వివరణ. 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 కర్ణాటక సంగీతము, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ దేస్ కర్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, [విజయవాడ నుండి రిలే] 12-00 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీ సంసార్ (హిందీ) 1-30 కు సూర్ పిస్సే: ఖయాల్, 1.50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా 2-30 హైదరాబాద్ వి వ లె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీకథ, 7-30 కర్ణాటకసంగీతకచేరి, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆటబొమ్మలు: నాటిక, 9-45 రవీంద్రసంగీత్: అపర్ణా సేన్ గుప్తా, 10-00కుమార్ పిస్సే:ఖయాల్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ(4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 [తరువాయి]

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 వార్తాసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వి. బి. కనకదుర్గ: వయొలిన్ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్ 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కర్ణాటక సంగీతం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎవలె, 9-15 నాటక గీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35భక్తి రంజని, [హైదరాబాద్ నుండి రిలే], 6-55 వార్తాసారరంగిణి, 7-00 తె-వా, 7-15 గాంధీజీ జీవిత గాథలు, భజన్, [హైదరాబాద్ నుండి రిలే], 7-30 హైదరాబాద్ వ లె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 యుగళ గీతావళి, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేవతీ రత్నస్వామి, 1-30 రికార్డులు, 1.50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరి [మద్రాస్ నుండి రిలే], 9-00 అం-వా, 9-15 కదంబం, 9-30 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 9-45 రేవతీ రత్నస్వామి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చాగల్లు గ్రామంలో దొమ్మి

6 గురికి గాయాలు, 59 మంది అరెస్టు

హైదరాబాద్, ఫిబ్ర 21

అనంతపురంజిల్లా చాగల్లుగ్రామంలో స్థానికులమధ్యవున్న కాలువ నీటి తగాదా కారణాన గత శుక్రవారం నాడు జరిగినదొమ్మిలో 6 గురు గాయపడ్డారని వారిలో ఒక పోలీసు కాన్స్టేబుల్ కూడ వున్నాడని దొమ్మి జరిగిన సమయములో పోలీసులు జరిపిన కాల్పులవల్ల కాదని నిన్న యిక్కడి పోలీసుకేంద్ర కార్యాలయానికి అందిన వార్త లో పేర్కొనబడినది. చాగల్లు దొమ్మిని గురించి మొన్న యిక్కడికి చేరిన సమాచారంలో యీ గ్రామం నెల్లూరుజిల్లాలోనిదనిపోలీసు కాల్పులవల్ల గాయాలు తగిలాయని తెలుపబడినది.

నిన్నటి తాజావార్తలో యీ సంఘటనను గురించి పైవిధంగా వివరిస్తూ యీ సంఘర్షణను సద్దుబాటు చేయ వెళ్ళినపోలీసులు ప్రజలను చెదరగొట్టుటకు గాలిలోకి తుపాకులు కాల్చారని దొమ్మికి కారణభూతులైన 89మందిని నిర్బంధంలోకి తీసుకోవటం జరిగిందని, వివరించబడినది.

డి. శే. డా. భుజంగరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ప్రజారోగ్యశాఖ అధికార్లూ, సిబ్బందీ, రీజినల్ కో ఆర్డినేటింగ్ ఆఫీసు అధికార్లూ, కామారెడ్డి ఎన్. ఎం. ఇ. పి. యూనిటు హెల్త్ ఆఫీసరు అయిన డా॥ భుజంగరావు అకాల మరణానికి తమ గాఢ సానుభావం ప్రకటించారు. దివంగతుని కుటుంబానికి వారు తమ సానుభూతిని తెలియజేశారు.

మేడ్చల్ బ్లాకులో పంచాయతీ రాజ్యం

హైదరాబాద్, ఫిబ్ర 21

ఆరోగ్య, పారిశుధ్య విధానాల రక్షణపృష్ఠ్యా హైదరాబాదు జిల్లా మేడ్చల్ బ్లాకుకు చెందిన సూరారం రైతులు తమ గ్రామం వెలుపల కంపోస్టు గోతులను 1962 జనవరిలో త్రవ్వనారంభించారు. ఇదుకై ఆ గ్రామ పంచాయతీ ఊరి వెలుపల కొంతభూమి విరాళంగా ఇచ్చింది. త్రవ్వకంపని ఆరంభమైంది.

బ్లాకు నిధులనుంచి 50 శాతాన్ని వెచ్చించి ఒంగోలుజాతి ఎద్దులను ఎనిమిదింటిని పంచిపెట్టారు. మేలుజాతి పశువుల నభివృద్ధి పరచడంలో ఉత్సాహం చూపే రైతులకు యీ ఎద్దులను ఇచ్చారు.

మాచబొల్లారం గ్రామ పంచాయతీ నిధులలోని రూ. 1950 లతో ఒకచిన్న వంతెనను నిర్మించారు. భద్రాపల్లి గ్రామపంచాయతీవారు సూరారం గ్రామస్థానిక ప్రజల సహకారంతో ఒక చావిడిని నిర్మించారు. కొత్తూరు గ్రామ పంచాయతీవారు రజ్జార్ ఖాన్ పేటలో ఒక పూరి పాఠశాలను కట్టారు.

అదిగాక పంచాయతీలు తమ గ్రామాలలో చిన్నతరహా నీటి పారుదల పనులను చేపట్టాయి. దబిర్పూర్, నూతంకల్, కుత్బిల్పూర్, ఖప్ర, సూరారం గ్రామాలలో చెరువులు మొదలైన వాటిని బాగుచేసే పనులను ప్రారంభించారు.

యు. ఎస్. అధ్యక్షుడు కెన్నడీ హర్షం

వాషింగ్టన్, ఫిబ్ర 21

అమెరికా అధ్యక్షుడు కెన్నడీ, అమెరికా ప్రథమఅంతరిక్షయాత్రికుడు కర్నల్ జాన్ గ్లెన్ విజయానికినాన్నాన్ని వెల్లడిస్తూ, అమెరికా ప్రజలకూ, దేశానికు తమ కృతజ్ఞతలను తెలిపాడు

సిక్కింవిద్యార్థ్యధ్యాపక బృందం

ప్రధానమంత్రితో సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

సిక్కింనుంచివచ్చినవిద్యార్థిఅధ్యాపక బృందం సభ్యులు ప్రధానమంత్రి భవనంలో ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను కలుసుకున్నారు కేంద్ర ప్రభుత్వం ఆహ్వానంపై వీరు ఇప్పుడు భారతదేశంలో పర్యటిస్తున్నారు.

సిక్కిం విద్యార్థులు భారత దేశం పర్యటించడం హర్షదాయకంగా వుందని, ఇట్టి పర్యటనలు విద్యార్థుల దృక్పథాన్ని విస్తృతం చేస్తాయని, వారి ప్రాంతంఅభివృద్ధికి అవి తోడ్పడగలవని ప్రధాన మంత్రి అన్నారు.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ వారికి విందు చేసింది. భారతప్రభుత్వ విద్యా సలహాదారు, శ్రీ కార్నాల్ విద్యార్థులందరికి మహాత్మా గాంధీ రచించిన "సత్యాన్వేషణ" అనే గ్రంథం, శ్రీ నెహ్రూ ఆత్మకథ, తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రతి-వీటిని బహూకరించారు.

భారతదేశంలో 15 రోజులు పర్యటించేందుకు యీ ప్రతినిధివర్గం యీ నెల 10వ తేదీన భారతదేశం వచ్చింది. దేశంలోని ప్రముఖ విద్యా, సాంస్కృతిక కేంద్రాలనూ, అభివృద్ధి ప్రాజెక్టులనూ, చరిత్ర ప్రాముఖ్యంగల ప్రదేశాలనూ వీరు సందర్శిస్తారు.

దేశంలో రబ్బరు ఉత్పత్తి

కేరళలో అత్యధిక మొత్తం

ఎర్నాకుళం, ఫిబ్రవరి 21

రబ్బరు పండిస్తున్న భూమి విస్తీర్ణము గత కొలది సంవత్సరాలుగా క్రమంగా పెరుగుతున్నది. దేశం మొత్తంమీద రబ్బరుపంటలో నూటికి 91 వంతులూ, రబ్బరు పండే భూమి వైశాల్యంలో నూటికి 95 వంతులూ కేరళ రాష్ట్రంలోనే వున్నది.

భారతదేశంలో రబ్బరు దక్షిణ ప్రాంతంలోనే పండుతున్నది. 1960 ఆఖరుకు 321,002 ఎకరాలలో రబ్బరు పండుతున్నది. కేరళలో 303,021 ఎకరాలు, మధురాను 13,610, మైసూరు 3,949, అండమాన్సులో 422 ఎకరాలలోనూ రబ్బరు పండుతున్నది.

క్రిందటి ప్రపంచ యుద్ధం ఆఖరు వరకూ భారతదేశంలో ఉత్పత్తి అయ్యే మడి రబ్బరు విదేశాలకు ఎగుమతి అవుతున్నది. యుద్ధ కాలంలోనూ, ఆ తర్వాతా దేశంలో అనేక రబ్బరు ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. అయినప్పటికీ కొంత మొత్తం విదేశాలనుంచి దిగుమతిచేసుకోక తప్పలేదు. దేశంలో రబ్బరు వాడకం 1955 లో 27,984 మెట్రిక్ టన్నులు, 1960 లో 45,941 మెట్రిక్ టన్నులు, 1960 లో 22,949 మెట్రిక్ టన్నులు సహజరబ్బరు, 8,466 మెట్రిక్ టన్నుల కృత్రిమ రబ్బరు దిగుమతిచేసుకోడం జరిగింది. దేశంలోని లైసెన్సు పొందిన రబ్బరు ఉత్పత్తిదార్ల సంఖ్య 1960 లో 600.

హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ వార్షికోత్సవము

హైదరాబాదు, ఫిబ్రవరి 21

మొన్న సాయంత్రం హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘ 13 వ వార్షికోత్సవము కేంద్ర కార్యాలయ ఆవరణలో శ్రీ గుంటక నర్సయ్య పంతులు (ఉపాధ్యక్షులు)అధ్యక్షతలో జరిగింది. శ్రీ నర్సయ్య పంతులు ప్రసంగిస్తూ, కేంద్ర సంఘ స్థాపన సమయంలో కలిగిన భావాలు, ఆశాటి ఉత్సాహచైతన్యములగూర్చి విశదీకరించారు. మానవుని జీవన యాత్రలో సర్వకాల సర్వావస్థల యందు, అమర సందేశమందించు గీతా ప్రబోధాత్మకమగు పవిత్రతాశయములతో కూడిన సహకార సిద్ధాంతముపై ఈ బీద చేనేత పారిశ్రామికుల సంస్థ నిర్మాణమైనదని, ప్రతి కార్యకర్త హృదయపూర్వకంగా, విశ్వసనీయముగా, సంస్థను సేవించుచు, సంస్థ ద్వారా తాను సహకరించబడాలని కార్యకర్తలనుద్బోధించారు. నూతన చైతన్యములతో పటిష్ఠమైన సేవానిరతితో, యీ సంస్థ సర్వతోముఖాభివృద్ధితో ముందుకు పురోగమించుటకై, తమ శుభాకాంక్షలను తెలిపారు. తదనంతరం కేంద్ర సంఘ చీఫ్ మేనేజర్ శ్రీ వి. కనకయ్య పంతులు సభాధ్యక్షులు శ్రీ గుంటక నర్సయ్య పంతులు యిచ్చిన అమూల్యాభిప్రాయములకు కృతజ్ఞతలు తెలుపుచు, పుష్పమాలాలంకృతులుగా చేశారు. ఆతర్వాత అల్పాహార విందుతో సమావేశ కార్యక్రమము ముగిసింది.

జమ్ములో యెన్నికలు వాయిదాపడవు

ఎన్నికల ప్రధాన కమిష్నర్ ప్రకటన

జమ్ము ఫిబ్రవరి, 21

జమ్ములో ఎన్నికలను వాయిదా వేయుట జరుగదని ఎన్నికల ప్రధాన కమిష్నర్ శ్రీ కె. వి. కె. సుందరం నేడిచట చెప్పారు. ఫిబ్రవరి 24 వ జమ్ము ప్రాంతంలో పోలింగ్ వుంది.

బ్యాలెట్ పెట్టెలు లోపభూయిష్ఠంగా నున్నందున కొత్త పెట్టెలను సరఫరా చేయువరకు ఎన్నికలు వాయిదా వేయాలని ప్రతిపక్షాలు కోరిన విషయాన్ని ప్రస్తావించి శాంతి భద్రతలకు భంగంకలిగిన లేక ప్రకృతి అవరోధాలు కలిగించిన తప్ప యింకే సందర్భంలోను యెన్నికలనువాయిదా వేయుటకు చట్టము అనుమతించదని ఆయన అన్నారు. శ్రీ సుందరం ఢిల్లీకి బయలుదేరుటకు ముందు విలేకరులతో మాట్లాడుచు యెన్నికలు మాత్రం వాయిదా పడవని ప్రకటించారు.

ఎన్నికలు వాయిదా వేయాలని కోరుట కూడదని శ్రీ సుందరం అన్నారు. బ్యాలెట్ పెట్టెల రహస్యభద్రతకై ఎన్నికల కమిషన్ యిచ్చిన హామీలను ప్రజాపరిషత్తు ప్రధాన కార్యదర్శి గత రాత్రి ఒక ప్రకటన చేస్తూ ఆమోదయోగ్యం కావన్నారు. ఎన్నికలు వాయిదా పడాలనే పరిషత్తు కోరింది. గత రాత్రి పరిషత్తు సభ్యులు సమావేశమై విషయాన్ని చర్చించి ఎన్నికల సంఘం యిచ్చిన హామీలకు అసంతృప్తి వెల్లడించారు.

అల్జీరియా ఒప్పందంపై ఇండియా హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

ఫ్రాన్సు మరియు అల్జీరియన్ నేషనలిస్టుల మధ్య జరిగిన ఒప్పందం వల్ల అల్జీరియాలోసప్తవర్షయుద్ధం ముగింపబడినందుకు ఇక్కడి అధికార వర్గాలు తమ హర్షాన్ని వెల్లడించాయి.

విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఈఒప్పందంపై తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

వాణిజ్య వ్యాపారాలు.

మెర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 44 2

హైదరాబాద్, ఫిబ్ర 21

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్కులు బియ్యం	53-00 55-50
గుజ్జులు	57-00 59-00
నెం. 19 నెంబర్లు	54 00 58-00
దొడ్డు బియ్యం	52-00 54-00
గర్కలు	53-00 56-00
వానకరాంలు	58-00 61-00
బంగారు తీగెలు	74-00 76.00
గొట్టెబియ్యం	48-00 51-00
24 నెంబర్లు	62.00 76-00
ఎస్. కె. కె. బియ్యం	61-00 75-00
కొత్తసాంబర్లు	68-00 71-00
పాతసాంబర్లు	76-00 80-00
కుసుమ బియ్యం	53-00 65-00
పచ్చజొన్నలు	35-00 37-00
చట్టి జొన్నలు	39-00 41-00
తెల్లజొన్నలు	42 00 46-00
పసుపు	118-00 120-00
కందులు పెద్దవి	41-00 44-06
కందులు చిన్నవి	57-00 39 00
మినుములు	66 00 69-00
సెనగలు	48-00 51-00
పెసలు	47-00 50-00
ఉలవలు	27-50 32-00
తెల్లం	28-00 32-00
మిరపకాయలు	90-00 140-00
చింతపండు	55-00 96-50
పుల్లిగడ్డ	8-50 12.00
యెల్లిగడ్డ	50-00 65-00
తెల్లనువ్వులు	108-00 130-00
ఆముదాలు	65-50 67-00
ధనియాలు	58.00 69-00
శనగలు	47-00 50-00
యిలాతిపల్కు పెద్దది	101-00 104-00
యిలాతిపల్కు సం॥ 18	78-00 88-00
జన్నిగోధుమలు	64 00 70-00
కర్ణాటి గోధుమలు	58-00 62 00
పత్తిగింజలు	85 00 87 00
కందిపప్పు పెద్దది	60-00 62-00
కందిపప్పు చిన్నది.	52 00 58-00
పెసరపప్పు	59-00 68-00
మినుపప్పు	88-00 90-00
పెసరపప్పు	68-00 70-00
పల్కుమానె 10 కిలో	19-25 19-88
కల్నిపిండి	28-00 28-25
అనుములు	34-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చు.

పశ్చిమ బెంగాల్‌లో 6వ రోజు పోలింగు

కలకత్తా, ఫిబ్రవరి 21

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో నేటి ఆరవ రోజు పోలింగులో 16 అసెంబ్లీ నియోజక వర్గాలకు, 7 లోకసభ స్థానాలకు పోలింగ్ ప్రారంభమైంది ఈ నియోజక వర్గాల ఓటర్ల సంఖ్య 11 లక్షలు.

ఈ రాష్ట్రములో గత రెండు రోజులలో పోలింగు చాలా మంది కొడిగా నడిచి యుండెను. కాని ఇప్పుడు పోలింగ్ బూత్ లు తెరువకముందే ఓటర్లు వచ్చి లైన్లలోనిలబడుతున్నారు. విద్యార్థులే ప్రాణాలనుండి వస్తున్న వార్తల వల్ల చాలావరకు పోలింగు చురుకుగా ప్రశాంతముగా సాగుతున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర-మైసూరు అంతర్ రాష్ట్రీయ టెన్నిస్ పోటీలు

మార్చి 16, 17, 18 తేదీలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఆంధ్రప్రదేశ్-మైసూర్ అంతర్ రాష్ట్రీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు మార్చి 16, 17, 18 తేదీలలో ఇచట జరుగగలవు

ఆంధ్రప్రదేశ్ జట్టు సెలక్షన్ పోటీ పబ్లిక్ గార్డన్స్‌లోని ఆసిఫ్ క్లబ్‌లో యీనెల 27, 28న జరుగును.

పంచాయతీరాజ్యంపై చర్చాగోష్ఠి

ఉస్మానియా విద్యార్థికి రు. 200 బహుమతి

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఉస్మానియా వైద్యకళాశాలవిద్యార్థి శ్రీ అజాజ్ అబ్దుల్ఖాదర్‌కు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున, ఢిల్లీలో జరిగిన జాతీయ అంతర్ కళాశాలల వక్తృత్వ పోటీలలో మూడవ బహుమతిగా రు. 200/- నగదులభించినది.

సమాజాభివృద్ధి మంత్రాంగము ఏర్పరిచిన ఈ పోటీలలో దేశములోని 15 విశ్వవిద్యాలయాలు పాల్గొన్నవి. "పాఠశాల, రాజకీయ, ఆర్థికాభివృద్ధులకు పంచాయతీ రాజ్యము తోడ్పడు వంటిది" అనునది చర్చనీయాంశము.

ప్రథమ, ద్వితీయ బహుమతులు రు 500/- మరియు రు. 300/- వరుసగా ఢిల్లీవిశ్వవిద్యాలయానికిమరియు గ్రామీణ సంస్థలకు లభించినవి.

వృత్తి విద్యార్హతల పరిగణన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

గ్లాస్గోలోని రాయల్ కాలేజి ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగు, కెమికల్ ఇంజినీరింగు, సివిల్ ఇంజినీరింగు, ఎలక్ట్రికల్ ఇంజినీరింగు, గనుల ఇంజినీరింగు, నౌకాశిల్ప శాస్త్రం, ఖనిజ శాస్త్రం, టెక్స్‌టైల్ టెక్నాలజీలలో యిచ్చే అసోసియేట్ మిస్సును ఆయా రంగాలలోని ఉన్నతోద్యోగులకు సర్వీసులకు నియామకం విషయములో పరిగణించడానికి భారతప్రభుత్వంనిర్ణయించింది.

రాకపోకలు

మునిసిపల్ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీమందుముల నరసింగరావు యాదగిరి గుట్టనుంచి ఫిబ్రవరి 21 వ తేదీనసాయంత్రం 6 గంటలకుహైదరాబాదుకు చేరుకున్నారు.

ప్రయాణీకుల ఇక్కట్లు

ఆర్యా,

నిజామాబాద్‌నగరములో చూడ్డానికి రెండు బస్‌స్టాండులు ఉన్నవి. అసలవి బస్‌స్టాండులుగ లేవు. ఒక బస్సు స్టాండువద్ద షెల్టరు చాల చిన్నదిగ యున్నది. ఇంకోక బస్సుస్టాండునందు షెల్టరు అసలేలేదు. ఇక్కడినుండిచాల రూట్లు కలవు. కాబట్టి బస్సు ప్రయాణీకులు కూడ చాల మంది వస్తారు. షెల్టర్స్ లేకపోవడంవలన ప్రయాణీకులు ఎండకు ఎండు తూ వానకు నానుతూ చలికి ఓర్చుకొంటున్నారు. మొదటి బస్‌స్టాండువద్ద షెల్టరు చాల చిన్నదిగ యుండడంవల్ల వేసవి కాలములో ప్రయాణీకులు ఎండకు తట్టుకొనలేక ఒకరిమీద నొకరు వచ్చి నిలుచుందురు ఇకపోతే వర్షా కాలములో వానకు నానలేక అదే పరిస్థితి. అటువంటప్పుడు జేబు దొంగలకు కూడ మంచిఛాన్సు ఉంటుంది. కావున ఆర్. టి. సి సాధ్యమైనంత వరకు త్వరలో రెండు బస్‌స్టాండులయందు షెల్టర్సు నిర్మించి ప్రయాణీకుల ఇక్కట్లను దూరము చేయవలెనని కోరుచున్నాము.

ఇట్లు

నిజామాబాద్ 17-2-62 : కె. బి. లాల్, జి. వి. ఎన్. రెడ్డి.

(రెండవపేజీ తరువాయి)

గోపాలకృష్ణయ్య గారు చెప్పినట్లు ముక్తాతత్వముతో విద్యార్థులను ఎన్ని విధములైన చెడుపనులు చేయించుటకు ఉపాధ్యాయులు పూనుకొన్నారో పత్రికల ద్వారా గూడా బుజువుపరుస్తున్నది.

ఉపాధ్యాయులందరినీ తిట్టినట్లు పత్రికలను తిట్టినట్లును ప్రకటితమైన వార్తలు, వాటిని గురించి వచ్చు విమర్శలు కేవలము ద్వేష పూరితములు. పత్రికలవల్ల ఎవరికిని అన్యాయము జరుగరాదనియు పత్రికలు ధర్మ దేవత వంటివనియు ఆయన వర్ణించినారు. పత్రుల హర్షధ్వానముల మధ్య మొదటినుంచీ చివరిదాకా గోపాలకృష్ణయ్యగారి ఉపన్యాసము సాగగా ఆయన ఉపన్యాసాన్ని పరిగించుకొని నవ్వులు చప్పట్లతో దీవించారని ఒకరు వ్రాయుట అన్యాయము. విశ్వవాణివారిపట్ల గోపాలకృష్ణయ్యగారు వహించిన తీవ్ర వైఖరి మాకొంటివారికి ఇటీవల రేగిన దుమారముకంటె ఎక్కువ కష్టము కలిగించినదే అయినమా ఆయనను సాధించదలిచినవారు సాహిత్య మార్గమున సాధించ గలుగుట గర్వకారణము అగును కాని అబద్ధములను సృష్టించి అల్లరిపాలు చేయవలెనని ప్రయత్నించుట గొప్పతనమును, విజయమును నియాపించదు.

ఇట్లు

కె. వెంకటేశ్వరశర్మ, జి నాగేశ్వరరావు నాయుడు, ఆర్. రాధాకృష్ణ, బి. వెంకటరావు, రామాచార్యులు.

(ఇంతటితో ఈ చర్చను ముగిస్తున్నాం. సం॥)

వేలము ప్రకటన

సుమారు (50,000) ఘనపుటడుగుల రౌండుచేకు కలప మరియు (10,000) ఘనపుటడుగుల చేకు సైజుకట్టె సుమారు (800) ఘనపుటడుగులగల లాట్లలో గవర్నమెంటు టింబరు ఈ క్రింద చూపబడిన స్థలములలో మరియు తేదులలో వేలము వేయబడును. వేలము ప్రతిదినము ఉదయము 11 గంటలకు ప్రారంభింపబడును.

1. సేల్ డిపో కోపు నెం. 10, జన్నారం సుమారు (10,000) ఘ॥ అ॥ రౌండు కలప తేది 2-3-1962.
2. గవర్నమెంట్ టింబరు డిపో జన్నారం. సుమారు (40,000) ఘ॥ అ॥ రౌండు మరియు సుమారు (10,000) ఘ॥ అ॥ సైజు తేది. 8-3-1962.

ఇతర నిబంధనములు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ మంచిర్యాల అదిలాబాద్ జిల్లానుండి తెలుసుకొనవచ్చును.

ఇట్లు

వి. యస్. శాస్త్రి

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ మంచిర్యాల డివిజన్.

హైదరాబాద్ స్మాల్‌కాజస్ ఛీఫ్ జడ్జి కోర్టులో

ఎస్. సి. నెం. 594 ఆఫ్ 1961

ఎస్. ఎల్లారెడ్డి గిర్మాపూర్ ... వాది

మరియు

చింతకుంట్ల యల్లారెడ్డి గోవిందాపూర్ ... ప్రతివాది

పైన పేర్కొనబడిన ప్రతివాది సి. యల్లారెడ్డిపైన ప్రాంసరీ నోటు కావతు పైకం రు. 1700/- వసూలు చేయుటకుగాను పై కోర్టులో వాదిచే కేసు నమోదు చేయబడినదని తెలుపనైనది పై కేసు 7-3-1962 తేదిన విచారణ జరుపబడును. కావున ప్రతివాది పై కోర్టులో పేర్కొనబడిన తేదిన హాజరు కావలసినదిగా కోరనైనది. హాజరుకాని యెడల కేసు విచారించి ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

కోర్టు అనుమతిన

జి. నారాయణరావు

బి. ఎస్ సి. ఎల్. ఎల్. బి.

అడ్వొకేట్, హైదరాబాద్.



2 వ వారము
ఫిబ్రవరి 28, 24, 25 తేదీలు
ఉ॥ 11-00 గం॥
ప్రత్యేక ఆటలు:
వి. వి. ఫిల్మ్స్:
భూ కైలాస్
(తెలుగు)
తా: ఎన్ టి రామారావు, నాగేశ్వరరావు, జమున, ఇ వి. సరోజ.
ప్రభాత్ - హైదరాబాద్
(Bahar)

4 వ వారం
బుద్ధా పిక్చర్స్
పాప పరిహారం
(తెలుగు)
తా: సావిత్రి, దేవిక.
ఆటలు: 6-5, 9-30.
రాహత్ - ముషీరాబాద్
రీగల్ - ఖైరతాబాద్
[Bahar]

16 వ సంయుక్త వారం:
అన్నపూర్ణా వారి:
ఐద్దరు మిత్రులు
నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఎ.
దీపక్ మహల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 6-00, 9-30
శ్రీ నివాస్ - వరంగల్.
—నవయుగ రిలీజ్

జగ్గయ్య సమర్పించు — జాగృతి చిత్ర
పదండి ముందుకు
దర్శకత్వం: వి. మధుసూదన్ రావు.
నటీనటులు:- జమున, జగ్గయ్య, గుమ్మడి, జి. వరలక్ష్మి.
సంయుక్త 8 వ వారము!
సాగర్ చిత్రా
హైదరాబాదు సికిందరాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 6-00, 9-30.
మరియు జై హింద్ టాకీస్ - సూర్యాపేట.
—వాణి రిలీజ్.

23-2-62 శుక్రవారం సా॥ 2-30 గం॥
గొప్ప విడుదల
అత్యద్భుత సాహస కృత్యములతో వినోదమునిచ్చు
వీరోచిత గాథా చిత్రం.
శ్రీకృష్ణ బాలాజీ ప్రొడక్షన్స్
ఆదర్శ వీరులు
(తెలుగు)
—:ఒకే పర్యాయం:—
సాగర్ చిత్రా
హైదరాబాద్ సికిందరాబాద్
రాజరాజేశ్వరి శ్రీనివాస్
వరంగల్ రామవరం
—ఈస్టిండియా విడుదల.

కాలేజీలలో ప్రేమ జీవితాలు
సావిత్రి * నాగేశ్వరరావు * జగ్గయ్య * రాజశ్రీ
ప్రతిబింబించారు.
కడుపుబ్బ నవ్వించే హాస్యం
రేలంగి * రమణారెడ్డి * గిరిజ సరఫరా చేశారు.
మధుర, ప్రజారంజక సంగీతం
శ్రీ ఎస్. రాజేశ్వరరావు చక్కగా సమకూర్చారు.
ఒకరిలు అందమైన గేవాకలర్ పంచరంగులలోవుంది
అంతాకలసి ఈ దశాబ్దపు ఉత్తమ చిత్రం అయింది.
జగపతి పిక్చర్స్ వారి:
ఆరాధన
దర్శకుడు: వి. మధుసూదనరావు
అన్ని తరగతుల ప్రేక్షకులు అభినందిస్తున్నారు.
కమల్ & ప్యారడైజ్
హైదరాబాద్ (ఎయిర్ కండిషన్డ్) సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు- పగలు 2-30, సా॥ 6.00, 9-30. గం.
ఇంకా లక్ష్మి-వరంగల్. శశిమహల్ - రాయ్‌చూర్‌లో
—వాణి రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Keddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing press Hyderabad A P

శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవం

హైద్రాబాద్, ఫిబ్రవరి 21

నల్గొండజిల్లా భువనగిరి తాలూకా యాదగిరి గుట్టపై శ్రీలక్ష్మీ నృసింహ స్వామివారి బ్రహ్మోత్సవములు శ్రీ ప్లవ నామ సం॥ ఫాల్గుణ శు॥ 1 బుధవారం (7-3-1962) నుండి ఫాల్గుణ శు॥ 12 శనివారము (17-3-1962) వరకు అతి వైభవముగా జరుపబడును.

మార్చి 7న ఉదయము స్వస్తివాచనము సాయంత్రం అంకురార్పణము, 8న ఉదయము ధ్వజారోహణము సా॥ భేరిపూజ దేవతాహ్వానం హావనారంభం, 9న ఉదయము హవనం ఉత్సవం సా॥ శేషవాహన సేవ, 10న ఉదయం హవనం ఉత్సవం సా॥ హవనం హంస వాహన సేవ, 11న ఉదయము హవనం ఉత్సవం సా॥ హవనం పొన్న వాహన సేవ, 12న ఉదయము హవనం ఉత్సవం సా॥ సింహవాహన సేవ, 13న ఉదయము హవనం ఉత్సవం సా॥ హవనం అశ్వవాహన సేవ ఎదురు కోళ్ళు, 14న ఉదయం హవనం హనుమంత సేవ సా॥ హవనం గజవాహన సేవ రా॥ తిరుకల్యాణం, 15న ఉదయము హవనం వెండి గరుడసేవ సాయంత్రము హవనం రాత్రికి విమాన రథోత్సవము. 16న ఉదయము హవనం పూర్ణాహుతి చక్రతీర్థ సేవ మరియు భూరిసింహావాన విద్వత్సూజ సాయంత్రము దోపుఉత్సవము శ్రీ పుష్ప యాగం దేవతావిసర్జన రాత్రి శృంగార డోలోత్సవము, 17న ఉదయము శతఘటాభిషేకము జరుగును.

10 నుండి 12 వరకు వేదాధ్యయనము, విద్వద్గోష్ఠి, కవితాగోష్ఠి మరియు పారాయణాదులు జరుగును. 13 నుండి 16 వరకు సుప్రసిద్ధ విద్వాంసుల సంగీత నృత్యగాన సభలు హరికథా కాలక్షేపములు మొదలగునవి జరుగును.

ఈ ఉత్సవ సందర్భములో 12నుండి శ్రీ భాగవత సప్తాహ మారంభమయి 18 వరకు జరుగును. దీనిలో శ్రీమద్భాగవత పారాయణములు జరుపగోరు భక్తుల సౌకర్యార్థమై ఒకటిగాని అంతకు మించిగాని పారాయణములు చేయించుటకు అవకాశ మేర్పరచబడినది. పారాయణ ము॥ 1కి (అన్ని ఖర్చులతోసహా) మొత్తము రూ. 201-0-0 వ్యయమగును. కావున ఇష్టము యున్నవారు వారి విరాళములను పోస్టుద్వారా దేవస్థానమునకు పంపి కార్యనిరతులు కావచ్చును.

హైద్రాబాదు, వరంగల్, నల్లగొండపట్టణములనుండి ప్రత్యేకముగా గవర్నమెంటు బస్సులు మరియు ప్రయివేటు బస్సులుకూడా ఉండగలవు. శ్రీయాదగిరి క్షేత్రము వంగపల్లి, రాయగిరు రైల్వే స్టేషనులకు మూడుమైళ్ళ దూరమున మాత్రమే ఉన్నది. ఈ స్టేషనులనుండి గుట్టకు బండ్లు, టాంగాలు కోరినన్ని సిద్ధముగా ఉండును.

యాత్రికుల నివాసమునకు దేవస్థానములో ధర్మశాలలు లైట్లు మొదలగు సౌకర్యములు గలవు.

—...

సుద్దాపెల్లి నుండి సిరికొండరోడ్డు నిర్మాణావశ్యకత

సిరికొండ, ఫిబ్రవరి 21

సిరికొండ గ్రామము నుండి ఏకంకరరోడ్డు గూడ 18 లేక 20 మైళ్ళ కన్న దగ్గరలోలేదు. సిరికొండ నుండి 20 మైళ్ల దూరములో సుద్దాపెల్లివద్ద హైద్రాబాదు - నాగపూరు తారురోడ్డుకు కలుపునట్లుగా సుద్దాపెల్లి నుండి సిరికొండకు కంకరరోడ్డు నిర్మించవలసిన అవసరం ఉన్నది, సిరికొండ నుండి వేములవాడ 16 మైళ్ళ దూరములో గలదు. వేములవాడ గొప్ప యాత్రాస్థలము. శివరాత్రికి ఇచట జాతరా జరుగును. నిజామాబాదుజిల్లా పరిషత్ వారుగాని పి డబ్ల్యు.డి. వారుగాని శ్రద్ధ తీసికొని ఈరోడ్డును నిర్మించిన బాగుండును. వాగులపైన వంతెనల నిర్మాణముగూడ చాల ప్రధానమైనది. వర్షాకాలములో మా ప్రాంతమువారికి రాకపోకల సౌకర్యములు ఏమీలేవు. ఈరోడ్డును సుద్దాపెల్లినుండి యానంపెల్లి, సుద్దల, దుబ్బాక, కొండూరు మీదుగా సిరికొండ వరకు నిర్మించవలెను. సిరికొండనుండి ఇందల్ వాయి 18 మైళ్ళ దూరములోగలదు. హైద్రాబాదు - నిజామాబాదు తారురోడ్డును కలుపు చోటుకు కనుక ఇందల్ వాయినుండి భింగల్ రోడ్డు నిర్మించిన బాగుండగలదు. (ఒ. వి.)

—

ఆసిఫ్‌నగర్ నియోజకవర్గం

హైద్రాబాదు, ఫిబ్ర 21

ఆసిఫ్ నగర్ నియోజకవర్గం నుండి నిలబడుతున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ డి. వి. ఎస్. ఎస్. మూర్తి ఎన్నికల ప్రచారార్థము గుడ్డలతో తయారు చేసిన 80 అడుగులయెత్తుగల కృత్రిమ యేనుగును కొందరు చించి గుడ్డపేలికలను వీధుల్లో చెల్లాచెదురు చేశారు.

ఈ ఏనుగు గుర్తు శ్రీ మూర్తిది (ఇం).

నాంపల్లి పోలీసులు ఇతని యింటి ముందు "ఏనుగు" నిలబడి ఉన్న చోట కాపలా ఉన్నారు.

కవి సమ్రాట్ శ్రీపైడిపాటి సుబ్బరామశాస్త్రి తాము రచించిన "వరదకృష్ణమ్మ" కావ్యాన్ని డాక్టర్ కె ఎల్. రావుకు ఇటీవల అంకితం చేశారు.

తెహరాన్ - సింగపూరు రహదారి

దాదాపు నిర్మాణం పూర్తి

బ్యాంకాక్, ఫిబ్ర 21

టెహరాన్- సింగపూర్ మధ్య నిర్మింపబడుచున్న 31,250 మైళ్ళ రహదారి యింకా 300 మైళ్ళ మాత్రము నిర్మించాల్సి యుందని ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘం నేడు వెల్లడించింది.

ఎకేఫ్ ఇన్‌ల్యాండు ట్రాన్సుపోర్టు, రహదార్ల కమిటీ సమావేశం గత సోమవారం యిచట ముగిసింది. కొందరు రహదార్ల ప్రవీణులు సూచించిన సలహాలను యీ సమావేశం ఆమోదించింది.

తూర్పు పాకిస్తాన్, బర్మాలో ప్రిఇన్ వెస్ట్‌మెంటు సర్వే జరుపుటకు, రహదార్ల నిర్మాణాన్ని పూర్తి చేయుట కవసరమగు పరికరాలను కొనుటకు అంతర్జాతీయ సహాయాన్ని పొందాలని ప్రవీణులు సూచించారు.

—

పాల్వంచ నియోజకవర్గం

పాల్వంచ, ఫిబ్ర 21

పాల్వంచ నియోజకవర్గములో ఈ నెల 19 వ తేదీన పోలింగ్ జరిగినది. ఉదయం ప్రజలు రావడం కొంచెము మందముగా జరిగినది. 10 గంటల నుండి ప్రజలు ఉద్ధృతంగా రావడం జరిగినది. కమ్యూనిస్టులు పల్లెప్రాంతాలలో పోలింగ్‌లో ఎక్కువ పాల్గొనలేదు. వారు ఎక్కువగా కొత్తగూడెం టౌన్‌లో గత ఎన్నికలలోకన ఇప్పుడుఎక్కువ వోట్ చేయించగల్గినారు. కాంగ్రెస్‌కూడ అక్కడే తగు ఏర్పాట్లు చేయించింది. ఏది ఎలా అయినప్పటికీ పల్లెలలో ఎక్కువగా కాంగ్రెస్ బలపరిచారు. పల్లెప్రాంతాలలో పిల్లలుకూడ కాంగ్రెసుపై అభిమానంతో ఓటర్లకు ప్రాధేయపడి చెప్పి ఓట్లు వేయించుకున్నారు.

.....

ఇందల్ వాయి - ధర్‌పెల్లి-భింగల్ రోడ్డు దుస్థితి

సిరికొండ, ఫిబ్రవరి 21

ఈరోడ్డును 1958లో ప్రారంభించి కొంత రోడ్డును నిర్మించిన తరువాత 1-4-1958 నుండి పని నిలిచి పోయినది. ఇందల్ వాయినుండి భింగల్ 24 మైళ్ళు గలదు. ధర్‌పెల్లి వరకు అనగా 12 మైళ్ళు అక్కడ కక్కడ మొరం రోడ్డు పోసినారు. కాని ఇంత వరకు మధ్యలో నున్న వాగులపైన వంతెనలు కట్టనందున ఇచ్చట ప్రజలు వర్షాకాలములో వేరే ప్రాంతాలకు ప్రయాణము చేయజాలక చాల ఇబ్బందులు పడుతున్నారు. కొందర పని ఉన్నవాళ్ళు చాల బాధపడి చాటగలుగుచున్నారు. మరికొందరు నీటి వేగముతో వాగులో కొట్టుకొని పోవుచున్నారు. స్త్రీలకు, చిన్న పిల్లలకు వర్షాకాలములో 4 నెలలు వాగులుదాటటానికి అవకాశలేదీలుకలుగదు కనుక నిజామాబాదుజిల్లా పరిషత్ వారుగాని పి. డబ్ల్యు. డి. అధికారులు గానిఇందల్ వాయినుండిభింగల్ వరకు కొందరగా రోడ్డు నిర్మించవలసిన అవసరము గలదు. వాగులపైన వంతెనలు గూడా లేవు. (ఒ. వి.)

—...

బ్రదుకా కామర్స్ కాలేజి

విద్యార్థులందరిలో బి.కాం. పరీక్షలో ప్రథముడుగా నెగ్గిన శ్రీకిశోర్ కర్వాంకర్‌కు మాదెర్ల శివచిదంబర య్య స్వర్ణ పతకం బహూకరింపబడింది. ఈ పతకాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మాదెర్ల రామారావు ఇచ్చారు.

ఇండియాలో 7వ రోజు పోలింగ్

నేడు పోలింగ్ జరిగే ప్రాంతాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

భారతదేశంలో పోలింగు ప్రారంభమై యీవాళ (ఫిబ్రవరి 23) ఏడో రోజు, తొమ్మిది రాష్ట్రాలలో పోలింగు కొనసాగుతోంది- యీ రాష్ట్రాలలో ఓటర్లు లోకసభకు 366 మంది సభ్యులనూ, రాష్ట్ర శాసనసభలకు 2,286 మంది సభ్యులనూ ఎన్నుకొంటారు.

మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో పోలింగు ప్రారంభమై యిది రెండవరోజు, ఆంధ్రప్రదేశ్, బీహారు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మూడో రోజు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్‌లలో నాల్గవరోజు, పశ్చిమ బెంగాల్‌లో ఏడోరోజు.

ఫిబ్రవరి 12వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో గద్వాల్, ఆదిలాబాద్, వరంగల్, మహబూబాబాద్, మిరియాలగూడా పార్లమెంటరీ నియోజకవర్గాలలోనూ, ఆలంపురం, నిర్మల్, ఆదిలాబాద్, ఘనపూర్, చెరియల్, చిల్లంచెర్ల, హాసన్‌పర్తి, అచ్చంపేట శాసనసభా నియోజకవర్గాలలోనూ పోలింగ్ జరుగుతుంది.

—...

హరిజన సేవాసంఘము

హైద్రాబాదు, ఫిబ్రవరి 21

చెన్నయ్యపల్లేలు తోట, బొల్లెజలి ఫాక్టరీలో 18-2-62 నాటి ఉదయము శ్రీ మొహమ్మద్ సుభాన్ ఖాన్ గారి అధ్యక్షతలో నొక సమావేశము జరుపబడినది. హరిజనులను విద్యా విషయకముగాను, సాంఘికముగాను అభివృద్ధిలోనికి తీసికొని వచ్చుటకు ఒక సంఘము ఏర్పాటయినది.

శ్రీ చేళ్ళ సత్యనారాయణ (అధ్యక్షులు), శ్రీ డి- నారాయణరావు (కార్యదర్శి), శ్రీ ఇ. నర్సింహ (సహాయ కార్యదర్శి), శ్రీ ఆర్. రామస్వామి కోశాధిపతిగా యెన్నికయినారు. యితర అధికార వర్గ సభ్యులుగూడా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినారు.

...—

కొందుర్గు పాఠశాలలో స్వయం పరిపాలనాదినము

కొందుర్గు, ఫిబ్రవరి 21

షాద్‌నగర్ తాలూకా కొందుర్గు జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాలలో "సెల్ఫ్ గవర్నమెంట్ డే" జరుపబడెను. అందు పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు ఉపాధ్యాయులుగను కుమారస్వామి (8వ తరగతి) ప్రధానోపాధ్యాయునిగను విశ్వనాథం ప్యూపిల్‌గను శ్రీ కె- జగదీశ్వరాచారి మరియు శ్రీ గోపాల్ రావు సలహాలతో వారి పాత్రలను క్రమంగా నిర్వహించిరి- అందు ముఖ్యముగా తమ పాత్రలకు జీవముపోసిన రాజేశ్వర్ మరియు లలిత (8వ తరగతి విద్యార్థులు) లకు శ్రీ పి. ప్రకాశం బి- ఏ. ప్రధానోపాధ్యాయులుగారిచే ప్రథమ ద్వితీయ బహుమతులు ఒసంగబడెను.

—

దుర్గాపూర్ ఇంజనీర్‌కు శిక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

కలకత్తా కెమికల్ ఇంజనీరు శ్రీ కె. కే దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో ఉద్యోగంకోసం కొలంబో ప్రణాళిక సౌకర్యంతో పలు విషయాలలో బ్రిటన్‌లో ఇప్పుడు శిక్షణపొందుతున్నారు. కిందటి మేలో బ్రిటన్‌కు వెళ్లారు. మిడ్‌లెండ్స్‌లోని ఒక ఉక్కు కర్మాగారంలో మూడునెలలు శిక్షణ అయి డెర్బీషైర్‌లోని మరో కర్మాగారానికి వెళ్ళారు. మిడిల్స్‌బరో చేరువలోనిదార్మన్, లాంగ్ లిమిటెడ్‌లో ఉన్నారు ఇప్పుడు.

హాంబర్గు మృతుల సంఖ్య 272

20 వేల మందికి నిరాశ్రయత

హాంబర్గు, ఫిబ్ర 21

పశ్చిమ జర్మనీలో కలిగిన విపరీత వరదలందు మరణించిన వారి సంఖ్య 272కు పెరిగిందని అధికారికత్యా తెలిసింది.

హాంబర్గు నగరంలోనే 250 గురు చనిపోయారు. యితర ప్రాంతాలలో మరో 19 గురు చనిపోయినట్లు అధికార వార్తలందినవి.

హాంబర్గులో ఇంకా 20 వేల మంది నిరాశ్రయులేననిఅంచనావేయబడింది యెచ్చటా రోగాలు విజృంభించినట్లు సమాచార మందకున్నా జాగ్రత్త చర్యలు మాత్రం తీసుకోబడుచున్నవి

...—

మూడవ పర్యాయం 'ట్రిక్కు'లో పాల్గొన్న ముదుసలి

హైద్రాబాదు, ఫిబ్ర 21

ఆలేరు నియోజకవర్గ కొలనుపాక గ్రామంలో ఒక 80 యేండ్ల ముదుసలి ఓటరు తనజీవితంలో మూడవ పర్యాయం ట్రిక్కు (ఓటింగు)లో పాల్గొంటున్నానన్నాడు నేనెవరికి వోటు చేయదలచానో వారిగుర్తును తెలుసుకుని ముద్రనుక్రమంగా వేయగలనని ఆ ఓటరు చెప్పాడు.

కర్రసహాయంలేకుండా నిలువలేని ఆ ముదుసలి పి.టి.ఐ. విలేఖరిప్రశ్నకు సమాధానమిస్తూ మార్కింగుపద్ధతివల్ల యిబ్బందేమీ లేదన్నాడు.

ఒక్కరికే ఓటేస్తావాళ్ళని ప్రశ్నిస్తే తక్షణమే అందుకుని "ఎందుకు? నేను రెంటికీ ఓటువేస్తాను. ఒకటి హైద్రాబాదు (శాసనసభ)కు, రెండోది ఢిల్లీ (పార్లమెంటు)కి" అని సమాధానమిచ్చాడు.

—

మద్రాస్ రాష్ట్రంలో పోలింగ్ విశేషాలు

మద్రాసు, ఫిబ్ర 21

10 లోకసభ నియోజకవర్గాలతో కూడిన 50 అసెంబ్లీ నియోజకవర్గాలలో నేడు పోలింగ్ ప్రారంభమైనది. నేడు ఈ రాష్ట్రంలో మూడవరోజు పోలింగు దక్షిణ ఆర్కాటు, సేలం మధురై, తిరుచురాపల్లి, తంజావూరు మరియు తిరునల్వేలీలో 55 లక్షల ఓటర్లు కలరు. మధురైలో ఉదయం పోలింగు మందకొడిగా ఉన్నను, తరువాతఉద్ధృతమైనది. మధురై (తూర్పు) అసెంబ్లీ నియోజకవర్గంలో మధ్యాహ్నంవరకు 50 శాతంవరకు ఓట్లు పోలైనవి. ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి లక్ష్మీకాంత అమ్మాళ్, స్వతంత్ర, కమ్యూనిస్టు మరియు జనసంఘం అభ్యర్థులను ఎదుర్కొనవలసివస్తున్నది. అసెంబ్లీ నియోజకవర్గం మధురై (మధ్య)లో చురుకుగా ఓటింగ్ సాగకున్నను 40 శాతంవరకు ఓటర్లు పాల్గొన్నారు. ఇక్కడ కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, ఫార్వర్డు బ్లాక్ నామినీలు, ఇండిపెండెంట్లమధ్య చతుష్కోణ పోటీజరుగుచున్నది.

.....

ప్రజారోగ్య కృషితై అణా విరాళం ఉద్యమం

నారాయణఖేడ్ బాకు సిబ్బందిచే రు. 500 వసూలు

మెదక్, ఫిబ్రవరి 21

నారాయణఖేడ్ బ్లాకులో ప్రజారోగ్య కార్యక్రమాల నిమిత్తము ఒక కొత్త పద్ధతి-అణా విరాళాల-సేకరణ ప్రారంభింపబడింది. హెల్తు విజిటర్, బి. డి. ఓ, తాసిల్దార్, బ్లాకు సిబ్బంది అనేక గ్రామాలలో తిరిగి యీ విరాళాలు సేకరిస్తున్నారు.

ఈ గ్రామాలలో సభకు ఆహ్వానింపబడిన వారంతా అప్పటి కప్పుడు ఒక్కొక్కఅణా విరాళముగా ఇవ్వాలనీ ఆ ధనముతో బ్లాకు సిబ్బంది మందులు కొంటారనీ తెలుపబడింది. హెల్తు విజిటర్ కుమారి విల్లీపద్మ యీ ఉద్యమము ప్రకారము ఇప్పటికి రు. 500 వసూలు చేయగలిగారు.

స్వయం సహాయోద్యమము క్రిందయిది కొత్తగా ప్రారంభింపబడి ప్రజల సహకారము పొందుతున్న ఉద్యమం.

కృపలానీ ఎన్నికల ప్రచారకేంద్రానికినిప్పు

అనుమానంపై ఒకరి అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 21

ఉత్తర బొంబాయి నియోజకవర్గంలో ఆచార్య కృపలానీ యెన్నికల కార్యాలయానికి వినియోగించబడుచున్నట్టి ఒక పాకకు యీరోజు 1 గంటకు నిప్పు అంటుకొన్నది. ఇరుగు పొరుగువారు మంటలార్పు లోగా పాక కొంత భాగం కాలిపోయింది. పాకలో పరున్న మాస్టరు నిరపాయంగా బయటపడ్డారు. ఈ సందర్భంగా పోలీసు ఒకరిని అరెస్టు చేసింది. .....

వలసల విమోచన కమిటీ

అధ్యక్షునిగా భారతప్రతినిధి ఎన్నిక

న్యూయార్క్, ఫిబ్ర 21

ఐక్యరాజ్య సమితిలోని భారత స్థిరప్రతినిధి శ్రీ ఝా ప్రపంచంలోని వలసల నిర్మూలనకు సమితిచే ఏర్పరచబడిన 17 గురు సభ్యుల కమిటీకి నేడు ఏకగ్రీవముగా అధ్యక్షునిగా ఎన్నికైనారు.

ప్రస్తుతం సమితియెదుర్కొంటున్న సమస్యలలో వలసల నిర్మూలన సమస్య ప్రధానమైనది కావునఈకమిటిప్రాధాన్యం విశేషమైనది. ఝా తమఎన్నిక అనంతరం మాట్లాడుతూ భారతదేశం వలసప్రాంతాల విమోచనకు చేస్తున్న కృషికి గౌరవ చిహ్నంగా తాము ఎన్నుకోబడినటులభావిస్తున్నామన్నారు. ఈ కమిటీ చేయవలసినపని చాలా ఉత్తమమైనదని చెప్పారు.

—...

గోవాలో పట్టుపడిన ఆయుధ సామగ్రి

పాంజిమ్, ఫిబ్ర 21

ఈవారంమొదట్లో ఇక్కడి పూర్వ గోవా ప్రభుత్వానికి చెందిన రు. 9 లక్షల విలువచేసే ఆయుధాలు మందుగుండు సామగ్రిని సైనికాధికారులు వశపరచుకున్నారు.

ఈ ఆయుధ సామగ్రి వాస్కోడిగామా మార్మగోవా పాంజిమ్‌లనుండి బయటపడింది. వీనిలో మందుగుండు సామగ్రి 150 టన్నులు దాదాపు 800 పిస్తోళ్లు 25 రివాల్వర్లు ఒక బ్రెన్ గన్ 200 కత్తులు కలవు. ——

9 మంది పాకిస్తానీలు అరెస్టు

బికనీర్, ఫిబ్ర 21

బికనీర్ జిల్లాలోని ఫ్లాన్ వాలీగ్రామంచాపులలో 9 మంది పాకిస్తానీలు భారత సరిహద్దులలోపలకువచ్చారన్న కారణాన సరిహద్దు భారతగస్తీ పోలీసులు అరెస్టు చేశారని ఇక్కడికి వార్త లందాయి. అరెస్టుఅయిన ఈ 9గురిలో యిద్దరు మహిళలు, 5 గురు పిల్లలు కూడ వున్నారని అందిన వార్తలలో వివరించబడినది.

అభ్యర్థుల్ని మాయం చెయ్యటం ఒక ఎన్నికల స్టంట్

లూధియానా జిల్లా మేజస్ట్రేటు ప్రకటన

లూధియానా, ఫిబ్ర 21

లూధియానా ఉత్తర నియోజకవర్గపు స్వతంత్ర అభ్యర్థి బాబూ బచన్ సింగ్ మాయం కావడాన్ని గూర్చి జిల్లా మేజస్ట్రేట్ ఒక ప్రకటన చేస్తూ పరిపాలనా యంత్రాంగాన్ని అపఖ్యాతిపాలు చేసి ఆమాయక ప్రజలను ఏదో నమ్మించాలని కొన్ని స్వారక్తులు పన్నిన ఎన్నికల స్టంటు మాత్రమే ఇది అని పేర్కొన్నారు. ఫిబ్రవరి 6 ఉదయం బాబూ బచన్ సింగ్ స్వయంగా రైలెక్కినట్లు పోలీసు దర్యాప్తు వల్ల తేలినట్లూయన వివరించారు. ఈ రహస్యాన్ని బట్టబయలుచేయడంలో తోడ్పడాల్సిందిగా ఆయన ప్రజల్ని, బచన్ సింగ్ బంధువుల్ని కూడా కోరుతూ విజ్ఞప్తి చేశారు.

జనసంఘంవారు నేటి సాయంత్రం నల్లజండాల ప్రదర్శన ఒకటి చేసి తమ అభ్యర్థి శ్రీ రామ్మూర్తి మాయమైనాడనీ అతనిని తిరిగి తమకు అందజేయాలనీ నినాదాలు చేశారు. తనవిషయమై రాష్ట్రపతికి, ప్రధానికి, హోంమంత్రికి వారు టెలిగ్రాంలు కూడా ఇచ్చారు.

—..

పుస్తకం జప్తు

హైద్రాబాదు, ఫిబ్ర 21

"థండిఆగ్" అనే పుస్తక ప్రతుల నింటిని జప్తుచేసుకుంటూ పంజాబ్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆంధ్రపత్రికేర్ గెజెటులో పునర్ముద్రిస్తున్నారు. శ్రీ నయీమ్ సిద్దీకి రచించిన ఈపుస్తకాన్ని కరాచీలోని మక్తబెచిరాగ్ రాహ్ అనేప్రచురణసంస్థ ప్రకటించింది. కరాచీలోని అంజుమన్ ప్రెస్‌లో దీనిని అచ్చువేశారు.

అద్భుతమైన చికిత్స
దురభ్యాసాలకు లోనైధాతు నష్టం చెంది, దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే 15 న. పై. పైసాంపుతో సంప్రదించండి.
డా॥ ఎ. పూర్ణచంద్రరావు
N. D. F. N. F. U. (Ceylon)
సెక్సు స్పెషలిస్టు.
వాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధీనగరం, విజయవాడ-3.

కనబడుటలేదు
చి॥ తేరావెంకట్ రెడ్డి వ॥ రాంరెడ్డి వయస్సు 12 సం॥ పిన్నపూర గ్రామము తా॥ దేవరకొండ నల్లగొండ జిల్లా.

యితనిని ఈ క్రింది అడ్రసుగల వారికి ఒప్పజెప్పిన లేక యథార్థ జాడ తెల్పినచో తగిన బహుమానము ఖర్చులతో సహా యివ్వబడును.
ఇట్లు
యం. సుధాకర్ రెడ్డి క్లర్క్
డి. ఇ. ఓ. ఆఫీసు, నల్లగొండ.

ప్రకటన
ఆసిఫాబాదు డివిజన్ వార్షిక బీడీ ఆకుల వేలం విక్రయములు
1962 సం.
వార్షిక బీడీ ఆకుల వేలములు 1వ తేది మార్చి 1962 గురువారం 11 గంటలకు మరియు 2వ తేది మార్చి 1962 శుక్రవారం 2 గంటలకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ మంచిర్యాల ఆక్షన్ హాలులో, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, ఆసిఫాబాదుగారిచే జరుపబడును. యితర విషయములు డివిజనల్ ఫారెస్టు ఆఫీసు ఆసిఫాబాద్ హై. క్వా. కాగజ నగర్ లో దొరుకగలవు.
సర్వోత్తమరావు, బి. యస్. ఎ. ఐ. ఎఫ్. సి.
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, ఆసిఫాబాద్
హై. క్వా. కాగజ్‌నగర్.

ఉషాకు ఓటు చేయండి
ఇండియాలో పేరుగాంచిన కుట్టుమిషన్
నగదు లేక వాయిదాల పద్ధతిపై పొంద వచ్చును
తెలంగాణకు సోల్ ఏజంట్లు:
నథూలాల్ జీ
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. A. A.